http://www.agnidharanews.com

# అగ్నిధార

మంగళవారం 19 మే 2026

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# పాలనలో కొత్త ట్రెండ్

- సీఎంలతోనే హోంశాఖలు
- ముఖ్యమంత్రులే హోం వంటి పవర్ ఫుల్ శాఖలను స్వయంగా చూస్తున్నారు
- నిజానికి రాష్ట్రాలలో కానీ కేంద్రంలో కానీ కీలకమైన శాఖగా నంబర్ టూగా హోం శాఖ ఉంటుంది
- లా అండ్ ఆర్డర్ తో ముడి పడి ఉన్న ఈ శాఖ ఎంతో ఇంపార్టెంట్‌గా ఉంటుంది.
- ఒక విధంగా చెప్పాలీ అంటే హోం మంత్రి అంటే వెయిటింగ్ చీఫ్ మినిస్టర్ అని గతంలో చెప్పుకునే వారు
- సీనియర్ మోస్ట్ లీడర్ కి ఈ శాఖ కట్టబెట్టేవారు
- దేశంలో సగం రాష్ట్రాలలో ముఖ్యమంత్రులే హోం మంత్రులుగా ఉంటున్నారు



హైదరాబాద్

ఈ దేశంలో కొత్త ట్రెండ్ పాలనలో సాగుతోంది. ముఖ్యమంత్రులే హోం వంటి పవర్ ఫుల్ శాఖలను స్వయంగా చూస్తున్నారు. నిజానికి రాష్ట్రాలలో కానీ కేంద్రంలో కానీ కీలకమైన శాఖగా నంబర్ టూగా హోం శాఖ ఉంటుంది. లా అండ్ ఆర్డర్ తో ముడి పడి ఉన్న ఈ శాఖ ఎంతో ఇంపార్టెంట్‌గా ఉంటుంది. రాజకీయంగా కూడా ఈ శాఖకు ఉన్న గ్లామర్ వేరుగా ఉంటుంది. ఒక విధంగా చెప్పాలీ అంటే హోం మంత్రి అంటే వెయిటింగ్ చీఫ్ మినిస్టర్ అని గతంలో చెప్పుకునే వారు. సీనియర్ మోస్ట్ లీడర్ కి ఈ శాఖ - మిగతా3లో



## పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు కీలక నిర్ణయం

- ఇకపై ఇమామ్‌లు, ముయజ్జిన్‌లు, ఆలయ పూజారులకు ఇచ్చే నెలవారీ గౌరవ వేతనం నిలిపివేయాలని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయం
- రాష్ట్రంలో మతపరమైన ప్రోత్సాహకాల్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటన



## రోడ్లపై నమాజ్ వద్దు..

- ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలి..
- రోడ్లపై ప్రజలు వెళ్లకుండా అడ్డుకునే హక్కు ఎవరికైనా ఉందా..?
- ప్రభుత్వ నిబంధన అంటే.. అది చట్టమే.
- యూపీ సీఎం యోగి సంచలన వ్యాఖ్యలు



## నేడు, రేపు వర్షాలు

- రెండు రోజుల తర్వాత నుంచి మరింత పెరగనున్న ఎండలు
- రాష్ట్రంలో రెండు రోజుల పాటు తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- రెండు రోజల తర్వాత నుంచి రాష్ట్రవ్యాప్తంగా మరింత పెరగనున్న ఎండ తీవ్రత



## అంతర్జాతీయ తీవ్రవాదాన్ని అంతం చేయాలి

- సైనిక ఘర్షణలతో యుద్ధాలకు పరిష్కారం లభించదు
- చర్చలతోనే శాంతి స్థాపన.. నార్వేలో ప్రధాని మోదీ వ్యాఖ్య
- రష్యా-ఉక్రెయిన్, మిడిల్ ఈస్ట్ యుద్ధాల్ని చర్చలు, దౌత్యమార్గాల ద్వారా ఆపాలి

## సింహాల రక్షణకూ 'ఏఐ'




- గిర్ అడవుల్లో పైలట్ ప్రాజెక్టు
- ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఎలా పనిచేస్తుంది
- ఎక్కడికక్కడ సీసీటీవీ కెమెరాలు, స్పీడ్ డిస్‌ప్లేల ఏర్పాటు
- వాహనాల వేగ పరిమితి గంటకు 30 కి.మీ మాత్రమే
- అతివేగంతో దూసుకెళ్తే, కమాండ్ కంట్రోల్ సెంటరుకు అలర్ట్
- రైల్వే ట్రాక్‌పై సింహం అడుగుపెట్టగానే అలర్ట్

## తెలంగాణ వడ్లకు కర్ణాటకలో భారీగా డిమాండ్

- ప్రధాన కారణం అదే
- తుంగభద్ర డ్యాంకు మరమ్మతులతో 3 కీలక జిల్లాల్లో క్రాప్ హాలిడే
- కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్
- ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిస్థాయిలో కట్టుబడున్న సర్కారు



హైదరాబాద్

రాష్ట్రంలో యాసంగి సీజన్‌లో వస్తున్న వడ్లలో సన్నాలకు పక్క రాష్ట్రాల్లో డిమాండ్ బాగా ఉంది. మరీ ముఖ్యంగా కర్ణాటకలోని కొన్ని జిల్లాల్లో డిమాండ్ ఎక్కువగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో అయితే నారాయణపేట, గద్వాల జిల్లాలతో పాటు నిజామాబాద్ జిల్లాలోని బోధన్ నియోజకవర్గంలో పండించిన సన్న ధాన్యాన్ని అధికంగా కర్ణాటక వ్యాపారులే పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. అంతేకాదు మహబూబ్ నగర్, వికారాబాద్ జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి. ప్రస్తుతం - మిగతా3లో

## కేరళ సీఎంగా వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం

- ఖర్గే, రాహుల్, రేవంత్ హాజరు
- కేరళలో కొలువుదీరిన యూడీఎఫ్ ప్రభుత్వం
- ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం
- 20మంది మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్





## చైనాలో భూకంపం..

- రిక్టర్ స్కేలుపై 5.2 తీవ్రత నమోదు
- ఈ భూకంపం మూలంగా జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు మృతి
- భూకంపం నేపథ్యంలో రవాణాకు అంతరాయం

# సోషల్ మీడియా పోస్టులపై నిఘా

- శాంతి-భద్రతల పరిరక్షణలో సరికొత్త అస్త్రం 'సాక్‌ఐ'..
- ఏఐతో సోషల్ మీడియాపై నిరంతర నిఘా
- హైదరాబాద్ సిటీ పోలీసులు సోషల్ మీడియాలో విద్వేషాలు, తప్పుడు ప్రచారాలను గుర్తించి అరికట్టేందుకు ఏఐ ఆధారిత 'సాక్‌ఐ'
- ఈ వ్యవస్థ ద్వారా శాంతిభద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలు, అసాంఘిక శక్తుల కదలికలను పోలీసులు సమర్థంగా పర్యవేక్షించనున్నారు
- దీంతో పోలీసులకు నేరాలను అరికట్టేందుకు పోలీసులకు సరికొత్త అస్త్రం దొరికినట్లయింది.




హైదరాబాద్

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో ఎప్పుడూ ముందుండే హైదరాబాద్ సిటీ పోలీస్ విభాగం, సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలను రెచ్చగొట్టే వారిపై ఉక్కుపాదం మోపేందుకు సోషల్ మీడియా అబ్జర్వేషన్ అండ్ సైబర్ ఇంటెలిజెన్స్ పేరుతో సరికొత్త కృత్రిమ మేధ ఆధారిత అప్లికేషన్‌ను ప్రారంభించింది. నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఆన్‌లైన్ వేదికలపై తప్పుడు ప్రచారాలు చేసే వారిని పసిగట్టడంతో పాటు, అసాంఘిక శక్తుల కదలికలను ఎప్పటికప్పుడు విశ్లేషించేందుకు ఈ అత్యాధునిక వ్యవస్థను హైదరాబాద్ పోలీస్ ఐటీ విభాగం రూపొందించింది. గతంలో సోషల్ మీడియా పర్యవేక్షణకు భారీగా సిబ్బంది అవసరమవ్వడమే కాకుండా గంటల తరబడి మాన్యువల్‌గా శ్రమించాల్సి వచ్చేది. కానీ ఈ 'సాక్ ఐ' ద్వారా ఇకపై అన్నీ ఆటోమేటెడ్ పద్ధతిలో నిరంతరాయంగా - మిగతా3లో

## నీట్ పేపర్ లీక్‌పై పార్లమెంటరీ కమిటీ కీలక నిర్ణయం

- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో సంస్కరణల అమలుతో పాటు పేపర్ లీక్ కేసును సమీక్షించాలని నిర్ణయం
- నీట్ ప్రశ్నపత్రం లీక్, కేసు దర్యాప్తు వివరాలు ఇవ్వాలన్న కమిటీ,
- ఛైర్‌పర్సన్ ప్రదీప్ కుమార్ జోషి సహా ఇతర ఉన్నతాధికారులకు కమిటీ నోటీసులు జారీ



# నీట్ పేపర్ లీక్‌పై పార్లమెంటరీ కమిటీ కీలక నిర్ణయం

నీట్ యూజీ 2026 పేపర్ లీక్‌పై పార్లమెంటరీ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లో సంస్కరణల అమలుతో పాటు పేపర్ లీక్ కేసును సమీక్షించాలని పార్లమెంటరీ కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు చర్చల కోసం నీట్ ఛైర్‌పర్సన్ ప్రదీప్ కుమార్ జోషి సహా ఇతర ఉన్నతాధికారులకు కమిటీ నోటీసులు జారీ చేసింది. నీట్ ప్రశ్నపత్రం లీక్, కేసు దర్యాప్తు వివరాలు ఇవ్వాలన్న కమిటీ, ఈనెల 21న కమిటీ ముందు విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. విద్య, మహిళలు, పిల్లలు, యువత, క్రీడలకు సంబంధించిన పార్లమెంటరీ స్థాయీ సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. నీట్ పేపర్ లీక్, చీూా సంస్కరణలపై మే 21న విద్యా మంత్రిత్వ శాఖలోని ఉన్నత అధికారుల నుంచి అభిప్రాయాలను సేకరించనున్నట్లు రాజ్యసభ ఒక ప్రకటన విడుదల చేసింది. చీూా సంస్కరణలపై కె. రాధాకృష్ణన్ కమిటీ నివేదిక అమలును సమీక్షించడం, అలాగే నీట్ యూజీ పేపర్ లీక్ కేసు దర్యాప్తు పురోగతిని తెలుసుకోవడం ఈ సమావేశ అజెండాలో ఉన్నాయి. ఇంకా విద్యారంగంపై కృత్రిమ మేధస్సు ప్రభావం, విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే వ్యూహాలపై కూడా ఈ కమిటీ చర్చించనుంది. ఈ చర్చల కోసం ఆంత్రోపిక్ ఇండియా, ప్రథమ్, ఐఐటీ కాన్పూర్, ఇన్ఫోసిస్, ఐఐటీ మద్రాస్‌కు చెందిన ప్రతినిధులు ఉన్నారు. కాగా, ఈ కమిటీకి కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ నేతృత్వం వహిస్తున్నారు.




**ఇతర అంశాలపైనా చర్చించనున్న కమిటీ**

ఇదిలా ఉండగా, మరొక ప్రత్యేక సమావేశంలో అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ ఉపకులపతి, మైనారిటీ విద్యా సంస్థల జాతీయ కమిషన్ ఛైర్‌పర్సన్‌తోనూ కమిటీ చర్చలు జరపనుంది. రిజర్వేషన్ల అమలు, ఖాళీలు, జాతీయ విద్యా విధానం వంటి వివిధ అంశాలపై ఈ చర్చలు సాగనున్నాయి. ఈ కమిటీ తన 379వ నివేదికపైనా చర్చించనుంది. ఇందులో మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖకు సంబంధించిన 365వ నివేదికలోని సిఫార్సుల అమలుకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఉన్నాయి. అంతేకాకుండా, 'జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి' పనితీరు సమీక్ష, చీజూ 2020 కింద చేపట్టిన ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలపై రూపొందించిన 368వ నివేదికలోని సిఫార్సుల అమలుకు సంబంధించి తీసుకున్న చర్యలపై రూపొందించిన 380వ నివేదికను కూడా ఈ కమిటీ పరిశీలించనుంది.

**మరో నిందితుడు అరెస్టు**

మరోవైపు నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో మరొకరిని అరెస్టు చేశారు. మహారాష్ట్రలోని లాతూర్‌లో రేణుకై కెమిస్ట్రీ క్లాసెస్ ఫౌండర్ శివరాజ్ రఘునాథ్‌ను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. ప్రశ్నపత్రం లీకేజీ, దానిని ఇతరులకు చేరవేసిన ముఠాలో శివరాజ్ సభ్యుడని దర్యాప్తులో భాగంగా అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో జరిపిన సోదాల్లో భాగంగా అతడి ఫోన్‌లో లీక్ అయిన ప్రశ్నపత్రం కనిపించడంతో అతడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. అనంతరం అతడిని కోర్టులో హాజరుపర్చగా 9 రోజుల కస్టడీ విధించింది. నీట్ యూజీ పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో మే 3న జరిగిన ఎగ్జామ్‌ను చీూా రద్దు చేసింది. ఈ క్రమంలోనే నీట్ యూజీ రీ ఎగ్జామ్‌ను జూన్ 21న నిర్వహిస్తామని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. వచ్చే ఏడాది నుంచి ఈ వైద్య ప్రవేశ పరీక్ష కంప్యూటర్ ఆధారిత విధానంలో జరుగుతుందని చెప్పారు. దాదాపు 23 లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్షకు నమోదు చేసుకున్నారు.

# కేరళ సీఎంగా వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం

కేరళలో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ ప్రభుత్వం కొలువుదీరింది. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో కేరళ 13వ సీఎంగా వీడీ సతీశన్? సోమవారం ప్రమాణం స్వీకారం చేశారు. ఆయనతో గవర్నర్ ఆర్లేకర్ ప్రమాణం చేయించారు. అయితే సతీశన్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు హాజరయ్యారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా వచ్చారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ హాజరయ్యారు.



**20 మంది మంత్రులు ప్రమాణం**

సతీశన్‌తో పాటు 20 మంది ఎమ్మెల్యేలను గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ మంత్రులుగా ప్రమాణం చేయించారు. వారిలో 14 మంది తొలిసారిగా మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. ఆదివారం యూడీఎఫ్ కూటమి పార్టీలతో చర్చల అనంతరం 20 మందికి మంత్రి పదవులను ఖరారు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు రమేశ్ చెన్నితాల, కే మురళీధరన్, ఎపీ అనిల్ కుమార్, సన్నీ జోసెఫ్‌తో పాటు ఐయూఎంఎల్‌కు చెందిన పీకే కున్హల్ కుట్టి, ఎన్ శంషుద్దీన్, కట్టుఎం షాజీ, పీకట్ట బషీర్, వీఇ అబ్దుల్ గఫూర్ ఉన్నారు. టీ రాధాకృష్ణన్ స్పీకర్‌గా, షనిమోల్ ఉస్మాన్ (మహిళ) డిప్యూటీ స్పీకర్‌గా వ్యవహరించనున్నారు.

**11 రోజుల తర్వాత సీఎంగా సతీశన్ పేరు**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత కేరళ ముఖ్యమంత్రి ఎవరనే దానిపై ఉత్కంఠ నడిచింది. కేసీ వేణుగోపాల్, సతీశన్ మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. దాదాపు 10 రోజులు పాటు మల్లగుల్లాలు, చర్చలు జరిగాయి. మే 14న కాంగ్రెస్ అధిష్ఠానం కేరళ ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ పేరును అధికారికంగా ప్రకటించింది. మే 7న తిరువనంతపురంలో జరిగిన కాంగ్రెస్ శాసనసభ పక్ష సమావేశంలో రాష్ట్రంలో సీఎల్పీకి కొత్త నాయకుడిని నియమించేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు పూర్తి అధికారం ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. దీనికి అనుగుణంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా అనేక ఇతర నాయకులతో సమావేశమైన ఏఐసీసీ పరిశీలకులతో కాంగ్రెస్ అధ్యక్షుడు, సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విస్తృత చర్చలు జరిపారు. ఈ చర్చలన్నింటి ఆధారంగా వీడీ సతీశన్‌ను సీఎల్పీ నాయకుడిగా నియమించాలని నిర్ణయించారు.

**న్యాయవాది టు సీఎం**

కొచ్చి సమీప నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది. పదేళ్లు కేరళ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగం కేఎస్‌యూతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. 2001 నుంచి పరావూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత ఐదేళ్లుగా కేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. ప్రతిపక్ష నేతగా పినరయి విజయన్ ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేశారు. కేరళ ముఖ్యమంత్రి పదవికి ముగ్గురు సీనియర్ నేతలు తీవ్రంగా పోటీ పడినప్పటికీ చివరకు సతీశన్ వైపే కాంగ్రెస్ అధిష్ఠానం మొగ్గుచూపింది. పదేళ్లుగా కేరళలో అధికారానికి దూరమైన పార్టీని విస్తృత ప్రజాబాహుళ్యం మద్దతుతో గెలిపించడంలో సతీశన్ కీలక పాత్ర పోషించారు. విపక్షనేతగా సమర్థంగా పనిచేయడంతో పాటు వామపక్షాల ఆధిపత్యానికి గండికొట్టారు. ఇటీవల జరిగిన కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి 140 స్థానాలకు గాను 102 స్థానాల్లో అఖండ విజయం సాధించి, మూడింట రెండు వంతుల మెజారిటీని సొంతం చేసుకుంది. ఇందులో కాంగ్రెస్ 63 స్థానాలు గెలుచుకోగా, మిత్రపక్షాలైన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఐయూఎంఎల్ 22, కేరళ కాంగ్రెస్ 8, ఆర్ఎస్‌పీ 3 స్థానాల్లో విజయం సాధించాయి.

## అంతర్జాతీయ తీవ్రవాదాన్ని అంతం చేయాలి

సైనిక ఘర్షణలతో యుద్ధాలకు పరిష్కారం లభించదని, శాంతి ఏర్పడబోదని ప్రధాని మోదీ అన్నారు. చర్చల ద్వారానే శాంతిస్థాపన సాధ్యమవుతుందని సూచించారు. రష్యా--ఉక్రెయిన్, మిడిల్ ఈస్ట్ యుద్ధాల్ని చర్చలు, దౌత్యమార్గాల ద్వారా ఆపాలని ప్రధాని సూచించారు. నార్వే పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. ఆ దేశ ప్రధాని జోనాస్ గర్ స్టోర్‌తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. అ సందర్భంగా మోదీ తాజా అంతర్జాతీయ పరిణామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ తీవ్రవాదాన్ని అంతం చేయాలని సూచించారు. "ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితిలో ఉంది. పశ్చిమాసియా అయినా, ఉక్రెయిన్ అయినా.. ప్రపంచం అంతా సంఘర్షణ ఎదుర్కొంటున్నాయి. ఇలాంటి సమయంలో ఇండియా, యూరప్.. సత్సంబంధాల్లో కీలక దశకు చేరుకున్నాయి" అని మోదీ అన్నారు. తీవ్రవాదంపై పోరులో ఇండియాకు మద్దతుగా నిలిచినందుకు నార్వేకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. ఇండియా--యూరప్ మధ్య గతంలో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై మోదీ మాట్లాడారు. ఈ నిర్ణయం చారిత్రాత్మకమైందన్నారు. రెండు దేశాల మధ్య ప్రగతికి, ఆర్థిక వృద్ధికి ఇది ఉపయోగపడుతుందని మోదీ వ్యాఖ్యానించారు. ఎఫ్‌టీయే ద్వారా 100 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడులు ఇండియాకు వచ్చే అవకాశం ఉంది. అలాగే, ఇండియాలో భారీ ఉపాధి కల్పనకు అవకాశం దొరుకుతుంది. ఇండియా, నార్వే మధ్య గ్రీన్ ఎనర్జీ, సీఫుడ్, ఇన్నోవేషన్ వంటి అంశాల్లో ఒప్పందాలున్నాయి. రెండు దేశాల మధ్య వ్యాపారం పదేళ్లలో రెండింతలు పెరిగింది. మోదీ తాజా నార్వే పర్యటనలో ఇరు దేశాల మధ్య డిజిటల్ హెల్త్, రీసర్చ్, ఏఐ, హెల్త్, టెక్నాలజీ వంటి అంశాల్లో ప్రాథమిక అవగాహనా ఒప్పందం కుదిరింది. ప్రస్తుతం మోదీ ఐదు దేశాల పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. స్వీడన్‌లో పర్యటన పూర్తి చేసుకున్న మోదీ.. తాజాగా నార్వేలో పర్యటిస్తున్నారు.

# చైనాలో భూకంపం..



చైనాలోని గ్వాంగ్జీలో భూకంపం సంభవించింది. ఆ భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.2 గా నమోదైంది. ఈ భూకంపం మూలంగా జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. లియుజౌ నగరంలో 7,000 మందికిపైగా నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భూకంప ప్రభావిత నైరుతి ప్రాంతంలో గాలింపు, సహాయక చర్యలు ముగిశాయి. భూకంపం నేపథ్యంలో రవాణాకు అంతరాయం కలుగుతోందని అధికారులు ఆందోళన వ్యక్తంచేశారు. అధికారులను ఉటంకిస్తూ ప్రభుత్వ మీడియా జిన్హువా తెలిపిన వివరాల ప్రకారం.. శిథిలాల కింద చిక్కుకున్న 91 ఏళ్ళ వృద్ధుడిని అధికారులు కాపాడారు. ఈ భూకంపం కారణంగా మరణించిన ఇద్దరిలో 63 ఏళ్ళ పురుషుడు, 53 ఏళ్ళ మహిళ ఉన్నారు. వీరు దంపతులని అధికారులు తెలిపారు. గల్లంతైన వారి కోసం గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ప్రభుత్వ వార్తా సంస్థ తెలిపింది. గాయపడిన నలుగురిని ఆస్పత్రికి తరలించారు. వారిలో ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం లేదని జిన్హువా వెల్లడించింది. భూకంపం కారణంగా సోమవారం తెల్లవారుజామున లియుజైలో పదమూడంతస్తుల భవనాలు కూలిపోయాయి. కొండచరియలు విరిగిపడటంతో పలు ప్రాంతాలకు వెళ్ళే దారులు మూసుకుపోయాయి. ఎత్తైన భవనాల నుంచి ప్రజలు భయంతో బయటకు పరుగు తీశారు. వందల ఇళ్ళు కూలిపోయాయి.

## పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు కీలక నిర్ణయం

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మతపరమైన ప్రోత్సాహకాల్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఇకపై ఇమామ్‌లు, ముయజ్జిన్‌లు, ఆలయ పూజారులకు ఇచ్చే నెలవారీ గౌరవ వేతనం నిలిపివేయాలని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్నారు. మతపరమైన గుర్తింపుల ఆధారంగా సంక్షేమ పథకాలు ఉండకూడదని సువేందు అధికారి నేతృత్వంలోని ప్రభుత్వం స్పష్టం చేసింది. జూన్ ఒకటి నుండి మతపరమైన వర్గీకరణ ఆధారంగా ఇచ్చే గౌరవ వేతనాల్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటివరకు సమాచార, సాంస్కృతిక వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాలు, మదర్సా విద్యా శాఖల ద్వారా ఈ పథకాలు అమలులో ఉన్నాయి. అవి వచ్చేలా మొదటి తేదీ నుంచి నిలిచిపోనున్నాయి. 2012లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారి ఇమామ్‌లకు నెలకు రూ. 2,500 గౌరవ వేతనం ప్రకటించింది. ఆ తర్వాత ముయజ్జిన్‌లకు కూడా ఆర్థిక సహాయం అందించారు. 2020లో హిందూ పూజారులకు కూడా గౌరవ వేతనం ఇచ్చే పథకం ప్రారంభమైంది. మొదట రూ.1,000గా నిర్ణయించిన ఈ వేతనం 2026 ఎన్నికల ముందు రూ.2,000కి పెంచారు. అయితే, ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు మతపరమైన గుర్తింపులపై ఆధారపడకూడదని స్పష్టం చేసింది. అందుకే ఈ పథకాలను నిలిపివేస్తూ, కోటా అర్హతను నిర్ణయించడానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనుంది. కోల్‌కత్తా హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంది. మమతా బెనర్జీ ప్రభుత్వ కాలంలో నిధుల పంపిణీలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేయడానికి రిటైర్డ్ జస్టిస్ బిశ్వజిత్ దాస్ ఆధ్వర్యంలో కమిషన్ ఏర్పాటు చేశారు. అలాగే, మహిళలపై జరిగిన దాడుల కేసులను పరిశీలించడానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. ఒక నెలలో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆశిస్తోంది.

## రోడ్లపై నమాజ్ వద్దు..



రోడ్లపై నమాజ్ చేసే విషయంలో ముస్లింలకు ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక హెచ్చరిక జారీ చేశారు. యూపీలో ఇకపై రోడ్లపై నమాజ్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లక్నోలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో సీఎం యోగి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రోడ్లను బ్లాక్ చేసి, నమాజ్ చేయడం సరికాదని సూచించారు. చట్టం అందరికీ సమానమే అన్నారు. "అందరూ నన్ను అడుగుతుంటారు. ఉత్తర ప్రదేశ్‌లో ప్రజలు రోడ్లపై నమాజ్ చేయరా అని. అలాంటిది ఇక్కడ ఉండదని చెబుతుంటా. కావాలంటే వెళ్లి చూడమని చెబతా. రోడ్లు ఉన్నవి రవాణా కోసం. ఎవరైనా రోడ్ల మీదకు వచ్చి ట్రాఫిక్ అడ్డుకోవాలని చూశారా..? ఇబ్బంది పెట్టారా..? రోడ్లపై ప్రజలు వెళ్లకుండా అడ్డుకునే హక్కు ఎవరికైనా ఉందా..? కొంతమంతి అడుగుతుంటారు.. తాము ఎక్కువ మంది ఉన్నప్పుడు ఇలా నమాజ్ చేయకుండా ఉండటం సాధ్యం కాదు కదా అని. మీ ఇంట్లో అంత స్థలం లేకపోతే.. దానికి అనుగుణంగా జనాభా తగ్గించుకోండి. అనవసరంగా జనాభా పెరగడాన్ని తగ్గించుకోవాలి. ప్రభుత్వ నిబంధన అంటే.. అది చట్టమే. అది అందరికీ సమానంగా వర్తిస్తుంది. నమాజ్ తప్పనిసరి. కానీ, మీ షిఫ్టుకు అనుగుణంగా చేసుకోండి. మేం ఆపం. కానీ, రోడ్లపై నమాజ్ చేయొద్దు" అంటూ యోగి వ్యాఖ్యానించారు. ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలని సూచించారు. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో పర్యటన సందర్భంగా కూడా యోగి ఆదిత్యనాథ్ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. కానీ, వాటిని టీఎంసీ పార్టీ ఖండించింది. ఇక, సీఎం యోగి తాజా వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## సింహాల రక్షణకూ 'ఏఐ'

"ఇందుగలదు అందులేదు" అన్న చందంగా ప్రతీచోటకూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ వేగంగా విస్తరిస్తోంది. చివరకు సింహాల పరిరక్షణకూ ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నారు. మనదేశంలో ఆసియా సింహాలు సహజసిద్ధంగా జీవిస్తున్న ఏకైక ప్రాంతమైన గుజరాత్‌లోని గిర్ అడవుల్లో ఈ పైలట్ ప్రాజెక్టు ప్రారంభమైంది. గిర్ అడవుల్లో నుంచి అకస్మాత్తుగా రోడ్లపైకి, రైల్వే ట్రాక్‌లపైకి వచ్చే సింహాలను వాహన ప్రమాదాలు, రైలు ప్రమాదాల బారిన పడకుండా కాపాడటమే దీని లక్ష్యం. ఇంతకీ ఈ సెక్యూరిటీ టాస్క్‌ను ఏఐ ఎలా పూర్తి చేస్తుంది ఓ వైపు సింహాల కదలికలను, మరోవైపు అడవుల సమీపంలోని రోడ్లపై, రైల్వే ట్రాక్‌లపై వాహనాలు, రైళ్ల కదలికలను ఎలా పర్యవేక్షిస్తుంది డేంజర్ జోన్లలోకి ప్రవేశించే సింహాలను ఏఐ ఎలా కాపాడుతుంది ఈ కథనంలో తెలుసుకుందాం.

**సింహాలకు ఆ ప్రమాదాల గండం**

గిర్ అడవులు ప్రధానంగా గుజరాత్‌లోని జునాగఢ్, గిర్ సోమనాథ్, అమ్రేలి జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. ఈ అడవుల ప్రధాన పరిపాలనా కేంద్రం, పర్యాటక ప్రవేశ ద్వారం సాసన్ గిర్ అనే గ్రామంలో ఉంది. ఈ ఊరు జునాగఢ్ జిల్లాలోని తలాలా తాలూకాలో ఉంది. గిర్ అడవుల్లోని ఆసియా సింహాల సంఖ్య గత ఐదేళ్లలో 32.2 శాతం పెరిగి 674 నుంచి 891కి చేరింది. అయితే ఇదే రేంజులో వాటికి రోడ్డు ప్రమాదాలు, రైలు ప్రమాదాల ముప్పు పెరిగింది. సింహాలు సాధారణంగా రాత్రి వేళల్లోనే సంచరిస్తాయి. చీకటి, పొగమంచు, వర్షం ఉన్నప్పుడు దూసుకొచ్చే రైళ్లు, వాహనాల వేగాన్ని సరిగ్గా అంచనా వేయలేక అవి ప్రమాదాల బారిన పడుతుంటాయి. ఆసియా సింహాలకు పొంచి ఉన్న ఈ ముప్పును తగ్గించే దిశగా గుజరాత్ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అర్జున్ మోఢ్వాదియా కీలక ముందడుగు వేశారు.

**ఏఐ కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థ**

అంతర్జాతీయ బిగ్ క్యాట్ అలయన్స్ (ఐబీసీఏ) ప్రధాన సదస్సు జూన్ 1, 2 తేదీల్లో దిల్లీలో జరగనుంది. దీనికి సంబంధించిన ముందస్తు సమావేశం మే 14న గుజరాత్‌లోని సాసన్ గిర్‌లో జరిగింది. ఈ సందర్భంగా గుజరాత్ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అర్జున్ మోఢ్వాదియా ముఖ్య ప్రకటన చేశారు. గిర్ అడవుల్లోని ఆసియా సింహాల పరిరక్షణ కోసం అధునాతన ఏఐ కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థను అందుబాటులోకి తెస్తామని ఆయన వెల్లడించారు. సింహాలను వాహన, రైలు ప్రమాదాల బారి నుంచి కాపాడటానికి ఈ సాంకేతికతను వివిధ దశల్లో గిర్ ప్రాంతమంతటా అందుబాటులోకి తెస్తామన్నారు. ఇందుకోసం అటవీ శాఖ పూర్తిస్థాయి సన్నాహాలను ప్రారంభించిందని అర్జున్ మోఢ్వాదియా చెప్పారు.

**ఏఐతో సింహాలను ఎలా కాపాడుతారు?**

ఈ హైటెక్ ప్రాజెక్టు కోసం గిర్ అడవుల్లోని పలు సున్నితమైన ప్రాంతాలను గుజరాత్ అటవీ శాఖ ఎంపిక చేసింది. ప్రత్యేక పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఆయా చోట్ల పర్యాటకులు అధికంగా రాకపోకలు సాగించే మార్గాల్లో వాహనాల వేగంపై పరిమితులను అమల్లోకి తెచ్చారు. సింహాలు ఎక్కువగా సంచరించే వానియవావ్ నాకా ఏరియా నుంచి సాసన్ గిర్ ఏరియా వరకు ఎక్కడికక్కడ ఆధునిక సీసీటీవీ కెమెరాలను, స్పీడ్ డిస్‌ప్లేలను ఏర్పాటు చేశారు. ఈ ఏరియాల మీదుగా రాకపోకలు సాగించే వాహనాల వేగం గంటకు 30 కిలోమీటర్లకు మించొద్దనే సూచనలను జారీ చేస్తున్నారు. కెమెరాలు, స్పీడ్ డిస్‌ప్లేలను ఒక కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానించారు. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ సాసన్ గిర్‌లోని డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (డీసీఎఫ్), వైల్డ్‌లైఫ్ డివిజన్ ఆధ్వర్యంలో 24 గంటలూ (24ఇ7) పనిచేస్తోంది. అతివేగంతో దూసుకెళ్లే వాహనాల వల్లే సింహాలు ప్రమాదాల బారిన పడుతుంటాయి. అలా జరగకుండా ఆపేందుకే ఈ ఏర్పాట్లన్నీ. ఒకవేళ ఈ మార్గాల్లో ఎవరైనా వాహనదారులు గంటకు 30 కిలోమీటర్లకు మించిన స్పీడుతో డ్రైవ్ చేస్తే, స్పీడ్ డిస్‌ప్లేలపై వాహన వేగం నమోదవుతుంది. ఈవివరాలు లైవ్‌లో సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అవుతాయి. ఏఐ సాఫ్ట్‌వేర్ ట్రాకింగ్ వ్యవస్థ ఈ వివరాలన్నీ కలిపి తక్షణమే కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరవేస్తుంది.

# సోషల్ మీడియా పోస్టులపై నిఘా..

-మొదటిపేజీ తరువాయి

జరుగుతాయి. దీనిలోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెంట్ డ్యాష్‌బోర్డ్ ద్వారా డయల్ 100 కాల్స్, అంతర్గత నిఘా సమాచారం, నగరంలో జరుగుతున్న ప్రధాన ఘటనల వివరాలను ఒకే చోట క్రోడీకరించి అధికారులకు పూర్తి స్థాయి క్షేత్రస్థాయి అవగాహన కల్పిస్తుంది.

**అద్భుతాలు చేస్తుంది..**

సాక్ ఐ తన ప్రయోగాత్మక దశలోనే అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన పురానాపూల్ ఎక్స్ రోడ్ ఘటనకు సంబంధించి 85 ద్వేషపూరిత, మతపరమైన సున్నితమైన అంశాలను, అలాగే గుడిమల్కాపూర్ వివాదానికి సంబంధించి పలు సోషల్ మీడియా ఖాతాలలో ఉన్న 126 పోస్ట్‌లను ఇది గుర్తించింది. ఇటువంటి కంటెంట్‌ను సకాలంలో తొలగించేలా తక్షణ చర్యలు చేపట్టడం ద్వారా శాంతి సామరస్యాలను కాపాడటమే కాకుండా, విద్వేషాలను రేకెత్తించే వారిని గుర్తించడం సాధ్యమైంది.

**సోషల్ మీడియా పోస్టులపై నిఘా..**

ప్రత్యేకించి మాదకద్రవ్యాల సరఫరా, మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై ఈ వ్యవస్థ దృష్టి పెడుతుంది. చిన్నారులపై లైంగిక వేధింపుల కంటెంట్, సైబర్ బుల్లింగ్, స్టాకింగ్ వంటి అంశాలను ఏఐ మోడల్స్ స్వయంగా గుర్తించి అప్రమత్తం చేస్తాయి. పోస్టుల తీవ్రతను బట్టి వాటిని హై, మీడియం, లో రిస్క్ కేటగిరీలుగా విభజించి, అభ్యంతరకర పోస్టులను తొలగించేలా సంబంధిత సోషల్ మీడియా సంస్థలకు నివేదిస్తుంది. నేరగాళ్ల నెట్‌వర్క్ విశ్లేషణ చేసే సామర్థ్యం ఈ అప్లికేషన్ ప్రత్యేకత కావడంతో, వివాదాస్పద పోస్టులను పదే పదే షేర్ చేసే వారిని, వాటిని వైరల్ చేసే ఖాతాలను ఇట్టే పట్టేస్తుంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా ఇది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంది.




**పోలీసులకు వెంటనే అలర్ట్**

ప్రతి ఫిర్యాదుకు ఒక యూనిక్ ట్రాకింగ్ నంబర్ కేటాయించి, అది పరిష్కారమయ్యే వరకు ఎండ్-టు-ఎండ్ మానిటరింగ్ చేస్తుంది. నగరంలో ప్రతిరోజూ జరిగే నిరసనలు, ర్యాలీలు, మతపరమైన ఊరేగింపుల వంటి కార్యక్రమాలపై ముందస్తు నిఘా ఉంచేందుకు 'ఈవెంట్ బేస్డ్ మానిటరింగ్' ఫీచర్‌ను ఇందులో పొందుపరిచారు. నిర్ణీత కీవర్డ్స్ ఆధారంగా సోషల్ మీడియా కార్యకలాపాలను ట్రాక్ చేస్తూ, ఏదైనా ముప్పు పొంచి ఉంటే వెంటనే పోలీసులను అప్రమత్తం చేస్తుంది.

అలాగే నేర పరిశోధనలో కీలకంగా మారిన ా్రాజవీ×చీ, ా్రా×చీ వంటి ఇన్వెస్టిగేషన్ టూల్స్ ఇందులో అంతర్భాగంగా ఉండటంతో సైబర్ కేసుల ఛేదన సులభతరం కానుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పబ్లిక్ ప్రొఫైల్స్, కీవర్డ్స్ ఆధారంగా సెర్చ్ చేసే సామర్థ్యం ఉన్న గ్లోబల్ సెర్చ్ ఇంజిన్ ద్వారా ఏదైనా అంశంపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను, వస్తున్న కథనాలను తక్షణమే విశ్లేషించే వీలు కలుగుతుంది.

**విప్లవాత్మక మార్పులు**

అత్యాధునిక ఏఐ సాంకేతికతతో కూడిన ఈ 'సాక్ ఐ' వ్యవస్థ పోలీసుల పనిభారాన్ని తగ్గించడమే కాకుండా, నేర నివారణలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. "సమాజంలో అశాంతిని రేకెత్తించే శక్తుల ఆటకట్టించేందుకు, మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చేందుకు ఈ ఏఐ వ్యవస్థను రూపొందించాం. మారుతున్న కాలానికి అనుగుణంగా నేరగాళ్లు సామాజిక మాధ్యమాలను అస్త్రంగా చేసుకుంటున్న తరుణంలో, అత్యాధునిక సాంకేతికతతో వారిని సమర్థంగా ఎదుర్కొంటాం" అని ఆయన స్పష్టం చేశారు.

# పాలనలో కొత్త ట్రెండ్

-మొదటిపేజీ తరువాయి

కట్టబెట్టేవారు. అయితే మారిన ట్రెండ్ లో చూస్తే ముఖ్యమంత్రులే ఇంతటి బరువైన శాఖను చూస్తున్నారు. తామే ఆ భారాన్ని మోస్తున్నారు. ముందే చెప్పినట్లుగా లా అండ్ ఆర్డర్ ఇపుడు రాజకీయాలను ప్రభుత్వాల తలరాతను శాసిస్తోంది. దాంతో పాటు ప్రభుత్వంలో నంబర్ టూ గా వేరెవరికో చాన్స్ ఇచ్చి తలనొప్పులు తెచ్చుకోవడం ఎందుకు అదేదో వన్ టూ రెండూ తామే ఉండాలన్న ఆలోచన కూడా ఇటీవల కాలంలో ఎక్కువగా వస్తోంది. అందులే దేశంలో సగం రాష్ట్రాలలో ముఖ్యమంత్రులే హోం మంత్రులుగా ఉంటున్నారు. దళపతిగా వెండి తెరను ఏలిన విజయ్ ముఖ్యమంత్రి అయ్యాక కీలక శాఖలను మంత్రులకు కేటాయించారు. ఆయనతో పాటు తొమ్మిది మంది మాత్రమే ఈ నెల 10న ప్రమాణం చేశారు. వారందరికీ తాజాగా ఆయన శాఖలు ప్రకటించారు. అందులో కీలకమైన హోం శాఖను విజయ్ తన వద్దనే ఉంచుకోవడం విశేషం. దాంతో ఆయన హోం, పోలీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖల ప్రత్యక్ష బాధ్యతలను స్వయంగా నిర్వహించనున్నారు. ఒక విధంగా ముఖ్యమంత్రిగా బాధ్యలతో పాటు హోం శాఖ కూడా కీలకమే కానీ విజయ్ మాత్రం ప్రతిష్టగా తీసుకుని తమిళనాడులో లా అండ్ ఆర్డర్ కి తానే పూర్తి బాధ్యత వహించాలని అనుకుంటున్నారు. : ఇక తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయితే మొదటి నుంచి తన వద్దనే హోం శాఖను ఉంచుకున్నారు. తెలంగాణా కాంగ్రెస్ లో ఎంతో మంది సీనియర్లు ఉన్నారు. కానీ ముఖ్యమంత్రి ప్రత్యేక ఆసక్తితో శ్రద్ధతో ఈ శాఖను రెండున్నరేళ్ళుగా చూస్తున్నారు.ఆయన స్వయంగా హోం శాఖను నిర్వహిస్తూ రాష్ట్రంలోని శాంతిభద్రతలు సాధారణ పరిపాలన విభాగాలను పర్యవేక్షిస్తున్నారు. అలా గట్టి హోం మంత్రిగానే పేరు తెచ్చుకున్నారు. ఇక మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మహారాష్ట్ర హోం మంత్రిగానూ కొనసాగుతున్నారు. ఆయన ముఖ్యమంత్రిగా తన విధులతో పాటు ఈ పదవిని కూడా నిర్వహిస్తున్నారు. ఒక చాలెంజ్ గా ఆయన స్టేట్ లో లా అండ్ ఆర్డర్ ని నడిపిస్తున్నారుమమతా బెనర్జీని దించేసి పశ్చిమ బెంగాల్ కి తొమ్మిదవ ముఖ్యమంత్రిగా తాజాగా ప్రమాణం చేసిన సువేందు అధికారి హోం మంత్రిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఆయన రాష్ట్ర హోం కొండ ప్రాంతాల వ్యవహారాల విభాగ శాఖలను చూస్తున్నారు. బెంగాల్ లో లా అండ్ ఆర్డర్ కత్తి మీద సాము లాంటిది. దాంతో పాటు ఢీ అంటే ఢీ గా రాజకీయం సాగుతుంది. దాంతో సువేందు అధికారి ఈ అతి ముఖ్య బాధ్యతలను తానే భుజాల మీద వేసుకున్నారు. మంత్రి షేర్ చేసిన క్రేజీ వీడియో వైరల్ ఇక దక్షిణాన కేరళం రాష్ట్రానికి నిన్నటిదాకా ముఖ్యమంత్రిగా పనిచేసిన పినరయి విజయన్ మొదటి రెండవ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వాలు రెండింటిలోనూ హోం మంత్రిగా తానే పనిచేశారు.ఆయన హోం శాఖతో పాటు సాధారణ పరిపాలన, నిఘా సమాచార సాంకేతిక శాఖలను కూడా తన వద్దే ఉంచుకుని రాష్ట్రాన్ని ముందుకు నడిపారు. ఇదే తీరున చూస్తే మధ్యప్రదేశ్‌కు ప్రత్యేకంగా హోం మంత్రి ఎవరూ లేరు. ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ స్వయంగా హోం శాఖను నిర్వహిస్తూ వస్తున్నారు. అలాగే ఉత్తర ప్రదేశ్‌కు ప్రత్యేకంగా హోం మంత్రిని తీసుకోలేదు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా హోం శాఖను నిర్వహిస్తున్నారు. వీరంతా అదే దారిలో : అంతే కాదు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ప్రస్తుతం హోం వ్యవహారాలు న్యాయ శాఖలను నిర్వహిస్తున్నారు. ఆయన మార్చి 2022 లో మంత్రివర్గాన్నిఏర్పాటు చేసినప్పటి నుంచి హోం మంత్రిత్వ శాఖ తన వద్దనే ఉంచుకున్నారు. బీహార్ కి కొత్త ముఖ్యమంత్రి అయిన సామ్రాట్ చౌదరి హోం, సాధారణ పరిపాలన, క్యాబినెట్ సెక్రటేరియట్, విజిలెన్స్, పౌర విమానయానం, ఎన్నికలు వంటి కీలకమైన, అత్యంత ప్రాధాన్యత గల పోర్ట్‌ఫోలియోలను పర్యవేక్షిస్తున్నారు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో ఇతర క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేకంగా కేటాయించని అన్ని శాఖలను కూడా ఆయన తన వద్దే ఉంచుకున్నారు. ఇలా అనేక మంది ముఖ్యమంత్రులు హోం శాఖ తమ వద్దనే ఉంచుకున్నారు.

# ఉప్పల్ రింగ్ రోడ్డు మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్ :** ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల కారణంగా ఉప్పల్ రింగ్ రోడ్డు మార్గంలో నేటి నుంచి మూడు నెలల పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. వరంగల్ వైపు వెళ్లే రహదారిని మూసివేయడంతో వాహనాలను జీఎస్ఐ, బీరప్పగడ్డ, ఉప్పల్ భగాయత్, ఓఆర్ఆర్ మార్గాలకు మళ్లించారు. ఉప్పల్, యాదగిరిగుట్ట బస్టాప్‌లను నల్లచెరువు కట్టకు మార్చారు. హబ్సిగూడ-నాగోల్ మార్గానికి ఎలాంటి ఆంక్షలు లేవు. భారీ వాహనాలను హయాత్‌నగర్, ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ మీదుగా మళ్లించారు. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులకు అలర్ట్. ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు గాను ఉప్పల్ రింగ్ రోడ్డు పరిధిలో నేటి (ఆదివారం) నుంచి మూడు నెలల పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, రాచకొండ ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ప్రకటించారు. ఉప్పల్ సర్కిల్‌లో వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారిని ఆదివారం నుంచి తాత్కాలికంగా మూసివేయనున్నారు. నిర్మాణ సామగ్రి తరలింపు, పిల్లర్ల ఏర్పాటు పనుల దృష్ట్యా ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా భారీ ఎత్తున దారి మళ్లింపులు చేపట్టారు. ఇందులో భాగంగా ఉప్పల్ సర్కిల్‌లో ఉన్న వరంగల్ బస్టాప్, యాదగిరిగుట్ట బస్టాప్‌లను తాత్కాలికంగా నల్లచెరువు కట్ట సమీపానికి మార్చారు.రామంతాపూర్ లేదా హబ్సిగూడ వైపు నుంచి వరంగల్ మార్గంలో వెళ్లే వాహనాలను జీఎస్ఐ వద్ద దారి మళ్లించనున్నారు. ఈ వాహనాలు పిస్తా హౌస్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ వెనుక భాగం నుంచి బీరప్పగడ్డ మీదుగా వరంగల్ జాతీయ రహదారిని చేరుకోవాల్సి ఉంటుంది. అలాగే నాగోల్, ఎల్బీనగర్ వైపు నుంచి వరంగల్ వెళ్లే వాహనాలు హయాత్‌నగర్ మీదుగా పెద్ద అంబర్‌పేట్ వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు పైనుంచి లేదా సర్వీస్ రోడ్డు మార్గంలో ఘట్కేసర్ వద్ద వరంగల్ జాతీయ రహదారికి చేరుకోవాల్సి ఉంటుంది. వరంగల్ వైపు నుంచి హైదరాబాద్ నగరంలోకి వచ్చే వాహనాలను మేఫీల్ హోటల్ వద్ద దారి మళ్లించనున్నారు. ఈ వాహనాలు ఉప్పల్ భగాయత్ మీదుగా నాగోల్ సర్వీస్ రోడ్డులోకి ప్రవేశించి నాగోల్ ఫ్లైఓవర్ వద్ద యూటర్న్ తీసుకుని నగరం లోపలికి రావాల్సి ఉంటుంది.వరంగల్ నుంచి వచ్చే భారీ సరుకు రవాణా వాహనాలను ఓఆర్ఆర్ మీదుగా హయత్‌నగర్‌కు మళ్లిస్తారు. అదే విధంగా వరంగల్‌కు వెళ్లే భారీ వాహనాలను కూడా హయత్ నగర్, ఓఆర్ఆర్ మీదుగా ఘట్‌కేసర్‌కు మళ్లించనున్నారు.



ఇక పీర్జాదిగూడ వైపు నుంచి సికింద్రాబాద్ వెళ్లే వాహనాలు ఉప్పల్ జంక్షన్ రాకముందే ఉన్న లక్ష్మారెడ్డి కాలనీ మీదుగా ప్రయాణించి ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద ఉన్న మాస్టర్ చెఫ్ రెస్టారెంట్‌కు చేరుకోవాలి. అక్కడ యూ-టర్న్ తీసుకుని సికింద్రాబాద్ వైపు వెళ్లాల్సి ఉంటుంది. పీర్జాదిగూడ నుంచి నాగోల్ వెళ్లాలన్నా.. నాగోల్ నుంచి వరంగల్ వైపు వెళ్లాలన్నా.. ఉప్పల్ భగాయత్ లేఔట్ మార్గాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచించారు. కాగా, హబ్సిగూడ నుంచి నాగోల్ వైపు వెళ్లే వాహనాలకు ఎలాంటి ఆంక్షలు లేవని ఆ మార్గం యథాతథంగా కొనసాగుతుందని ఎంఎంసీ కమిషనర్ స్పష్టం చేశారు. రాబోయే మూడు నెలల పాటు వాహనదారులు పోలీసులకు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని కోరారు.

## తెలంగాణ వడ్లకు కర్ణాటకలో భారీగా డిమాండ్

-మొదటిపేజీ తరువాయి

కర్ణాటకలోని తుంగ భద్ర డ్యామ్ 33 గేట్లకు మరమ్మతులు చేస్తున్నారు. ఫలితంగా కర్ణాటకలోని రాయచూరి, బళ్లారి, కొప్పళ తదితర జిల్లాల్లో క్రాప్ హాలిడే (పంట విరామం) ప్రకటించారు. అంతేకాదు బెంగళూరువాసులు తినే సన్న బియ్యం సింహభాగం ఈ ప్రాంతం నుంచే వెళ్లేదని పౌర సరఫరాల సంస్థ అధికారి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యాసంగి సన్న ధ్యానం కర్ణాటకలోని ఈ జిల్లాలకు ప్రస్తుతం గణనీయంగా వెళుతోందని తెలిపారు. ఇక రాష్ట్రంలోని వరి కోతలు ముందుగా మొదలయ్యే బోధన్? నియోజకవర్గం నుంచి దాదాపు రెండు లక్షల టన్నుల్ని ప్రధానంగా కర్ణాటక, మహారాష్ట్ర వ్యాపారులు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది.

**ఆంధ్ర వ్యాపారులు, రైస్ మిల్లర్లు సైతం**

ఏపీ వ్యాపారులు, రైస్ మిల్లర్లు రైతుల నుంచి సన్నధాన్యం భారీగా కొంటున్నారు. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల నుంచి ఏపీ, చెన్నై వ్యాపారులు మధ్యవర్తుల ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్నారు. మిర్యాలగూడలో పెద్ద సంఖ్యలో ఉండే మిల్లర్లు సైతం రైతుల నుంచి సన్న ధాన్యం కొంటున్నారు. యాసంగి సీజన్‌లో 90 లక్షల టన్నుల ధాన్యం కొంటామని పౌర సరఫరాల శాఖ ప్రకటించింది. క్షేత్రస్థాయిలో పరిస్థితుల్ని పరిశీలిస్తుంటే 75-80 లక్షల టన్నుల్లోపే ఉండొచ్చని పౌర సరఫరాల సంస్థ అధికారి అభిప్రాయపడ్డారు. సన్నధాన్యాన్ని ఇతర రాష్ట్రాల వ్యాపారులు కొంటుండటమే ప్రధాన కారణమని అన్నారు.

**కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**

రైతులు పండించిన ప్రతి గింజను కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో శ్రీ లక్ష్మీ గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన ఇటీవల పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్కారు ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు. ఈ మేరకు రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన చివరి గింజ వరకూ మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.

**కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు**

ఇదిలా ఉండగా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. పండించిన పంట అమ్ముకునేందుకు రైతులకు కష్టాలు తప్పట్లేదు. రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నా, కొనుగోళ్లు సాగక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పండించిన పంట అకాల వర్షాలకు తడిస్తే తమ పరిస్థితి ఏంటని అన్నదాత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నేడు, రేపు వర్షాలు



ద్రోణి, ఉపరితల చక్రవాత ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో ఇవాళ, రేపు, ఎల్లుండి ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఇవాళ భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, సంగారెడ్డి,వికారాబాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి,జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రేపు నల్గొండ, రంగారెడ్డి,సంగారెడ్డి,వికారాబాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నెల 21 వరకు అప్రమత్తంగా ఉండాలి : మరోవైపు ఎల్లుండి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎండ తీవ్రత మరింత పెరగనుంది. రానున్న 4 రోజులు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని, వడగాలులు కూడా వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల 21 వరకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది.

**క్యుములోనింబస్ మేఘాల కారణంగా వర్షాలు**

ఈ రోజు 45 డిగ్రీల పైన ఉష్ణోగ్రత ఉండటంతో 7 జిల్లాలకు రెడ్ అలర్ట్‌ను ప్రకటించింది. కుమురం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, జగిత్యాల, మంచిర్యాల, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే సూచనలు ఉన్నాయని తెలిపింది. మంగళవారం 5 జిల్లాలు, బుధ, గురువారాల్లో 7 జిల్లాల్లో వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతాల్లో క్యుములోనింబస్ మేఘాల కారణంగా ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

**నిప్పుల కుంపటిలా మూడు జిల్లాలు**

రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో ఉత్తర తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు అల్లాడిపోతున్నాయి. ఆదివారం పగటిపూట నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు నిప్పుల కుంపటిని తలపించాయి. నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలంలో 45.7 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. కాగా మోస్రా, భీమ్‌గల్ మండలాల్లో వడగాలులు వీచాయి. నిర్మల్ జిల్లా దస్తూరాబాద్‌లో 45.3 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. కాగా దస్తూరాబాద్, తానూరులలో వడగాలులు నమోదయ్యాయి. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలో 45.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

## కరీంనగర్ మంత్రులకు పవర్ కట్

**కరీంనగర్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తన కేబినెట్‌ను పూర్తిస్థాయిలో విస్తరించకుండా ఇప్పటికీ ఎమ్మెల్యేలను ఊరిస్తున్నారు. అసంతృప్తి వ్యక్తమైన ప్రతీసారి విస్తరణ అంశాన్ని తెరపైకి తెస్తున్నారు. అయితే రెండున్నరేళ్లుగా కోఆర్డినేషన్‌తో పాలన సాగిస్తున్నారు. కరీంనగర్ మంత్రులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సీఎం పాల్గొనే ప్రతీ కార్యక్రమంలో పాల్గొనడమే ఇందుకు నిదర్శనం. అయితే తాజాగా సీఎం సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఉమ్మడి జిల్లాకు చెందిన శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌తోపాటు తొలిసారి ఎమ్మెల్యే అయి మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పవర్ కట్ చేశారు.సీఎంఆర్ఎఫ్ విషయంలో నిన్నటి వరకు మంత్రులు తమ ఉమ్మడి నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులతోపాటు రాష్ట్రవ్యాప్తంగా సిఫార్సు చేయడానికి సౌలభ్యం ఉండేది. కానీ ఇప్పుడు ఆ వెసులుబాటును కట్ చేశారు. ఇకపై ముగ్గురు మంత్రులు ఉమ్మడి జిల్లా వరకు మాత్రమే సిఫారసు చేయాల్సి ఉంటుంది. రాష్ట్రస్థాయిలో చేస్తే పరిగణనలోకి తీసుకోరు.సీఎంఆర్ఎఫ్‌కు సంబంధించి దరఖాస్తులు, చెక్కుల సవరణ ప్రక్రియలను పూర్తిగా డిజిటల్ పరిష్కారంగా మార్చారు. ఇది అభ్యర్థుల సమాచార నమోదు నుంచి చెక్కుల పంపిణీ, భౌన్స్ వరకు ట్రాక్ చేయడానికి, మినహాయింపులు తగ్గించడానికి, మేనేజిమెంట్‌లో జోక్యాలను తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా పాలనలో పత్రాలు, నిర్ణయాలపై పారదర్శకతతో పాటు వేగవంతమైన తనిఖీలు కూడా సులభమవుతాయి.సిఫార్సుల పరిమితి స్థానిక స్థాయిలో నిధుల సమకూర్పు ఫోకస్‌ను పెంచే అవకాశం కలిగిస్తుంది. ఈ కారణంగా నియోజకవర్గ ధోరణుల పరంగా మంత్రుల బాధ్యతలు స్పష్టమవుతాయి. మరిన్ని పారదర్శక చర్యలు వల్ల సిఫార్సుల వ్యక్తిగత నియంత్రణ పెరుగుతుంది. అయితే రాజకీయసంబంధాలలో వ్యతిరేక భావనలను పెంచే అవకాశం ఉంది. డిజిటలైజేషన్ దశ అధికారిక ప్రక్రియలను వేగవంతం చేసినప్పటికీ, సాంకేతిక ప్రాప్తి లేని ప్రాంతాల ప్రజల కోసం సాయంగా ఏర్పాటు చేయకపోతే కొందరు లబ్ధిదారులు నష్టపోయే అవకాశముంది.ఈ నిర్ణయం మంత్రుల రాజకీయ వ్యూహాలకు, స్థానిక అభివృద్ధి ప్రాధాన్యాలకు ప్రభావం చూపుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోనే ఫోకస్ పెరగడంతో మెరుగైన సామాజిక బహుమతి కార్యక్రమాలు సాధ్యమవుతాయని సమర్థకులు అంటున్నారు. మరోవైపు, రాష్ట్రీయ స్థాయిలో సమానమైన ప్రాజెక్టుల కోసం పోటీ తగ్గడంతో కీలక ప్రాజెక్టులకు సమయస్ఫూర్తి తగ్గే ప్రమాదం ఉండొచ్చు

## సంపాదకీయం

# ఒకప్పుడు అప్రతిహతం.. నేడు హతం!


దేశంలో కమ్యూనిజం సిద్ధాంతాలను బలోపేతం చేసిన కమ్యూనిస్టు పార్టీలు.. తాజా ఎన్నికలతో కనుమరుగయ్యాయి. ప్రజా పాలనలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన సీపీఐ, సీపీఎం పార్టీలు.. పలు రాష్ట్రాల్లో అధికారం చలాయించాయి. అయితే.. ఒక్కొక్క దశలో ఎదురైన అనేక సంఘర్షణల కారణంగా కాలానికి అనుగుణంగా దూసుకుపోయే తత్వాన్ని అలవరుచుకోని కామ్రేడ్లు.. ప్రజా క్షేత్రంలో తమను తామే ఓడించుకుని.. అధికారానికి దూరమయ్యారు. తాజాగా కేరళలో ఎల్‌డీఎఫ్ కూటమి సైతం ఓటమి పాలవడంతో దేశంలో ఎక్కడా కమ్యూనిస్టుల ప్రభుత్వం లేకుండా పోయింది. మొత్తం 36 రాష్ట్రాల్లో ఎక్కడా కమ్యూనిజం ప్రభావం కూడా కనిపించకపోవడం గమనార్హం. 1980వ దశకంలో, సీపీఐ(ఎం) నేతృత్వంలోని వామపక్ష పార్టీలు కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లను ఏకకాలంలో పాలించాయి. లోక్‌సభలోనూ సత్తా చాటాయి. 2004లో 60కి పైగా సీట్లు గెలుచుకుని అత్యున్నత స్థాయికి చేరుకున్నాయి. భారత్–అమెరికా అణు ఒప్పందంపై లోక్‌సభలో దాదాపు 60 మంది ఎంపీలు ఉన్న వామపక్ష కూటమి మద్దతు ఉపసంహరించుకోవడంతో, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం బలపరీక్షను ఎదుర్కోవలసి వచ్చింది. ఇది అప్పట్లో పెను సంచలనంగా మారింది. పశ్చిమ బెంగాల్‌లో 1977 నుండి 2011 వరకు వామపక్ష కూటమి అధికారంలో ఉంది. ఈశాన్య రాష్ట్రం త్రిపురను 1993 నుండి 2018 వరకు పాలించింది. ఇక, కేరళలో ప్రతి ఐదేళ్లగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ తాజా ఎన్నికల్లో అధికారం కోల్పోయింది. 1977లో పశ్చిమ బెంగాల్‌లో సీపీఐ(ఎం) అధికారంలోకి వచ్చింది. తద్వారా ఏ రాష్ట్రంలోనైనా ఏ పార్టీకి దక్కని సుదీర్ఘ నిరంతర పాలనకు నాంది పలికింది. జ్యోతి బసు 23 సంవత్సరాలకు పైగా ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2000లో బుద్ధదేబ్ భట్టాచార్య సీఎం అయ్యారు. ఆ తర్వాత వామపక్షాలు మరో 11 సంవత్సరాల పాటు బెంగాల్‌ను పాలించాయి. ఈశాన్య రాష్ట్రం త్రిపురలో 1993 నుండి 2018 వరకు వామపక్షాలు అధికారం దక్కించుకున్నాయి. 1993లో రాష్ట్రంలో వామపక్షాలు ఘనవిజయం సాధించాయి. అసెంబ్లీలోని 60 స్థానాలకు గాను సీపీఐ(ఎం) ఒక్కటే 44 స్థానాలను గెలుచుకుంది. 1998 వరకు దశరథ్ దేబ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ తర్వాత మాణిక్ సర్కార్ బాధ్యతలు స్వీకరించి 20 సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగారు. త్రిపురలో 25 ఏళ్ల వామపక్ష కూటమి పాలన 2018లో బీజేపీ అనూహ్యంగా ఓడించడంతో ముగిసింది. 2023లో బీజేపీ విజయాన్ని పునరావృతం చేసింది. కేరళలో సీపీఐ(ఎం) పేలవమైన ప్రదర్శనతో వామపక్షాల చివరి కంచుకోట కూలిపోయింది. ప్రస్తుత ఓట్ల లెక్కింపు సరళి ప్రకారం, ఈ దక్షిణ రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ సునాయాసమైన ఆధిక్యాన్ని సాధించింది. 2016లో అధికారంలోకి వచ్చిన పినరయి విజయన్ నేతృత్వంలోని సీపీఐ(ఎం) లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోయింది. 1977 తర్వాత తొలిసారిగా భారతదేశంలో కమ్యూనిస్ట్ ముఖ్యమంత్రి లేక పోవడం గమనార్హం. మరో వైపు దేశవ్యాప్తంగా కార్మికులు, కర్షకుల ఉద్యమా లకు పెట్టింది పేరుగా ఈ పార్టీ ప్రాభవం దక్కించుకుంది. గత వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాల చరిత్ర మహోన్నతమైనది. రష్యా అక్టోబర్ విప్లవ ప్రభావంతోనే ఇండియాలో కూడా 1925లోనే రాడికల్ హ్యూమనిస్టు యంయన్.రాయ్, దత్,యస్ఏ డాంగే, తదితర కార్మిక నేతల నేతృత్వంలో "కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా" సీపీఐ కి అంకురార్పణ జరిగింది. ఆనాటి బ్రిటిష్ వలసవాదులు కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించడంతో అప్పట్లో రహస్యంగా పనిచేయవలసి వచ్చింది. దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టులు ఎన్నెన్నో ఉద్యమాలు చేసారు. గ్రామీణ రైతాంగ ఉద్యమాలు మొదలు, పట్టణ పారిశ్రామిక కార్మికుల ఉద్యమాలు, సింగరేణి, ఆర్టీసీ కార్మికులు , ఉపాధ్యాయ, బ్యాంకు, రైల్వే, ఆర్టీసీ , ఎలక్ట్రిసిటీ , టెలిఫోన్, ప్రభుత్వ ఉద్యోగులైతేనేమి, బీడీ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులైతేనేమి, ఇళ్ల స్థలాల ఉద్యమాలైతే నేమి , జీతాలు, కూలీలు, బోనసులు, పని పరిస్థితుల మెరుగుదల మొదలైన వన్నీ కోట్లాది ప్రజలకు అందిన మేరకు అవన్నీ కమ్యూ నిస్టు ఉద్యమాల ఫలితాలే. లక్షలాది కమ్యూనిస్టు కార్యకర్తల , నాయకుల త్యాగాల ఫలితమే నేడు అమలులో ఉన్న ప్రావిడెంటు ఫండ్ , పెన్షన్, సెలవులు, 8 గంటల పని, తదితర సౌకర్యాలు. ఆదివాసీ గిరిజనులకు,పేదలకు కొన్నయినా భూములు దక్కాయంటే కమ్యూనిస్టులు, నక్సలైట్లు, మావోయిస్టులు, వేలాది మంది ప్రాణ త్యాగాలతో సాధించి పెట్టినవే. ఇంతటి మహత్తర ఉద్యమాల చరిత్ర వేల వేల పేజీలు వేలాది పుస్తకాలుగా డాక్యుమెంట్లుగా రికార్డయి వున్నాయి. నిజానికి కాంగ్రెస్ పార్టీ గురించి చాలా మంది చర్చిస్తారు. కానీ, కాంగ్రెస్ కంటే కూడా ముందుగానే గ్రామాల్లో పరిఢవిల్లిన పార్టీ సీపీఐ అంటే ఆశ్చర్యం వేస్తుంది. ఏ గ్రామానికి వెళ్లినా.. నాలుగు రోడ్ల కూడలిలో ఎర్ర జెండా ఎగరేసే దిమ్మెలు దర్శనమిస్తాయి. కనీసంలో కనీసం పది మంది అయినా.. నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో కనిపిస్తారు. అలా ఒకప్పుడు ప్రాభవాన్ని సంతరించుకున్న పార్టీ, పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర తదితర రాష్ట్రాల్లో అధికారంలోకి కూడా వచ్చింది. నైజాం రాజరికం ఉన్న తెలంగాణ రాష్ట్రం లో భూస్వామ్య శృంఖలాలు తెంచడంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర కీలకమైనది. ఆంధ్రమహాసభ కార్యక్రమం లో రహస్యంగా ప్రవేశించి గ్రంథాలయ ఉద్యమం,రాత్రి బడులు లాంటి చిన్న చిన్న సంస్కరణలు ద్వారా రైతాంగ ఉద్యమానికి పునాదులు వేసింది. చివరకు అది 'తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం' గా మారి ఐదు లక్షల గ్రామాలకు ఎర్రజెండా విస్తరించింది. "దున్నే వానికే భూమి" కీలక నినాదం ను ముందుకు తేవడం ద్వారా దేశంలో భూసంస్కరణలు అమలు జరపడానికి కమ్యూనిస్టుల పోరాటమే మూలం. సైద్ధాంతిక గందరగోళం మధ్య సరైన పంథాలో పయనం సాగించలేకపోయిన భారత కమ్యూనిస్ట్ పార్టీ 1964లో రెండుగా చీలింది. సీపీఐ నుంచి కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) సీపీఎం పార్టీ అవతరించింది. సీపీఐకి చండ్ర రాజేశ్వరరావు, నల్లమల్ల గిరి ప్రసాద్, సీపీఎంనకు పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య లాంటి దిగ్గజాలు నేతృత్వం వహించారు. కమ్యూనిస్టు పంథా విషయంలో తిరిగి సీపీఎం పార్టీలో తలెత్తిన విబేధాల మూలంగా 1967లో మరో చీలికకు దారితీసి 'నక్సల్ బరీ 'గ్రామంలో తలెత్తిన తిరుగుబాటుతో (భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్టు, లెనినిస్ట్ పార్టీ ,సీపీఐ(ఎంఎల్)గా ఉనికిలోకి వచ్చింది. బెంగాల్ నక్సల్బరీ రైతాంగ ఉద్యమం విభేదాలలోనే చారుమజుందార్, కానూసన్యాల్, వినోద్ మిశ్రా లాంటి నేతలు నక్సలైట్ ఉద్యమానికి బాటలు వేశారు. ఆంధ్రప్రదేశ్ లో దేవులపల్లి వెంకటేశ్వరరావు,తరిమల నాగిరెడ్డి, చండ్ర పుల్లారెడ్డి,పైలా వాసుదేవరావు, కొండపల్లి సీతారామయ్య లాంటి నేతలు పనిచేశారు. కమ్యూనిస్టు ఉద్యమంలో నిజానికి1948 నుండే చీలికలు మొదలయ్యాయి. 1948లో శిబ్దాశ్ ఘోష్ విడిపోయి వేరే పార్టీని ఉద్యమాలను నిర్మించారు. అది నేటికీ బలమైన ట్రేడ్ యూనియన్ గా జాతీయ స్థాయిలో కొనసాగుతుంది. నేటికి కూడా కమ్యూనిస్టులు అనేక చీలికలు పేలికలు కావడంతో వారి ఉద్యమాలు కొన్ని ప్రాంతాలకే పరిమితమయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లోనే సీపీఐ ఎంఎల్ లో అనేక చీలికలు కనిపిస్తాయి. జనశక్తి, ప్రజాపంథా, ప్రతిఘటన, ప్రజాప్రతిఘటన, లిబరేషన్, న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీ యూసీసీఆర్ఐ ఎంఎల్ ఇలా చెప్పుకుంటూ పోతే పదుల సంఖ్యలో చీలికలుగా కమ్యూనిస్టు పార్టీ ముక్కలుచెక్కలైంది. నేడు వివిధ పార్టీలుగా , గ్రూపులుగా ఉన్నప్పటికీ వారంత కమ్యూనిస్టు వారసులే అని పేర్కొనవచ్చు. రష్యా, చైనా తదితర తమ్యూనిస్టు దేశాలు కూడా మార్కెట్ ఎకానమిలో భాగమై ముందుకు సాగుతున్నారు. అంబేద్కర్, నెహ్రూ, లోహియా , కమ్యూనిస్టులు ఎంతో ఆశలు పెట్టుకున్న నేషనలైజేషన్ స్థానంలో యూ టర్న్ తీసుకొని ప్రపంచీకరణ పేరిట ప్రయివేటీకరణ ముందుకు సాగుతున్న దశ. ఎన్నో ఉద్యమాలతో సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం స్థానంలో తిరిగి పన్నెండు, పద్నాలుగంటల పని విధానం చాపకింది నీరులా ముందుకు వస్తున్నది. సంఘటిత శక్తుల్లో నీరసం ఆవహించింది. వందేళ్లలో ఊహించని వారెందరో ఆర్థిక వ్యవస్థలో ఎదిగి రాజకీయాలను నిర్దేశిస్తున్నారు. కార్మిక వర్గాన్ని సమిష్టి పారిశ్రామిక వర్గంగా ఎదిగించాలనే ఆలోచన చేయకపోవడం వల్ల కమ్యూనిస్టు లకు సొంత వనరులు , సొంత లాబీలు తగ్గి పోయాయి.

# కేరళ కిరీటం సతీశన్‌కు...



పదేళ్ల సుదీర్ఘకాలం తర్వాత కేరళ ప్రజలు మెచ్చి చరిత్రాత్మక విజయాన్ని కట్టబెడితే ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎంపిక చేసుకోవటానికి కాంగ్రెస్ పదిరోజుల సుదీర్ఘ సమయం తీసుకుంది. ఎట్టకేలకు వడస్సేరి దామోదరన్ సతీశన్‌కు ఆ పదవి కట్టబెట్టాలని గురు వారం నిర్ణయించింది. ఈ కాంగ్రెస్ మార్కు కథ అన్నిచోట్లా ఉండేదే. కాకపోతే ఆ పార్టీకి మెజారిటీ లభించే రాష్ట్రాలు కుంచించుకుపోతుండటంవల్ల ఇటీవలి కాలంలో ఆ సంగతి ఎవరికీ పెద్దగా తెలియకుండాపోయింది. కేరళలో సతీశన్‌తోపాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సీనియర్ నేత రమేష్ చెన్నితల కూడా సీఎం రేసులో ఉన్నారు. వారి మధ్య తీవ్ర పోటీ ఉంది. అంతేకాదు... కేరళలో వారి ఇళ్ల దగ్గర గత పది రోజులుగా సాగుతున్న హడావుడికి అంతూ పొంతూ లేదు. ఏ క్షణంలోనైనా తమ నాయకుణ్ణి అధిష్టానం ఎంపిక చేస్తుందని ఆ నాయకుల్ని సమర్థిస్తున్న పార్టీ కార్య కర్తలు రాత్రింబగళ్లు ఆశగా ఎదురుచూశారు. బెదిరింపులు, ఆగ్రహ ప్రకటనలు సరేసరి. అందుకే ఎంపికలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంది. అంతిమ నిర్ణయం అధిష్టానానిదేనని చెప్పడం, శాసనసభాపక్షం తీర్మానం ఆమోదించటం రివాజు. అయితే మెజారిటీ సభ్యుల మనోభావాల్ని పరిగణనలోకి తీసుకోవాలన్న మెలిక ఎప్పుడూ ఉంటుంది. మొత్తం 140 స్థానాలున్న కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 63 స్థానాలు లభించగా, ఆ పార్టీ ఆధ్వర్యంలోని యునైటెడ్ డెమాక్రటిక్ ఫ్రంట్(యూడీఎఫ్) కూటమికి మొత్తంగా 102 వచ్చాయి. ఇలా భారీ స్థాయిలో జనం ఆమోదముద్ర ఉన్నా, కూటమి పక్షాలు ఆ అంశాన్ని త్వరగా పూర్తిచేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నా పార్టీ అధిష్టానం అడుగు ముందుకేయలేక పోయిందంటే సమస్య ఎంత జటిలంగా మారిందో అర్థం చేసుకోవచ్చు. ఏఐసీసీ నాయకుడిగా తనకున్న పలుకుబడితో అధికశాతం మందికి కేసీ వేణుగోపాల్ టిక్కెట్లు ఇప్పించుకోగలిగారు. అందుకే ఎన్నికైన 63 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో ఏఐసీసీ పరిశీలకులు విడివిడిగా భేటీ అయినప్పుడు 47 మంది ఆయన వైపే మొగ్గారు. ఎమ్మెల్యే కాకపోయినా ఇంతమంది ఆయన వెనకుండటం చిన్న విషయం కాదు. అయితే మిత్ర పక్షాలు, ముఖ్యంగా ఐయూఎంఎల్ మరో నాయకుడు వీడీ సతీశన్‌కు ఇవ్వాలని సూచించాయి. మొన్నటివరకూ విపక్ష నేతగా ఉండటంవల్ల ఆ పార్టీలతో ఏర్పడిన సాన్నిహిత్యం సతీశన్‌కు పనికొచ్చినట్టుంది. రమేష్ చెన్నితలకు మద్దతు పలికినవారి సంఖ్య స్వల్పం. ఎన్నికలొస్తే ఓటమిపాలవుతామన్న బెరుకుకన్నా, గెలిస్తే ఎవరిని ఎలా ఒప్పించా లన్న చింత పార్టీ అధినాయకత్వానికి అధికం. ఇందుకు తనను తానే నిందించుకోవాలి. రాష్ట్రాల్లో పార్టీ ఎదుగుదలకు విశేషంగా కృషిచేస్తూ, ప్రజానీకంలో పట్టు సాధించిన వారంటే నాయకత్వానికి భయం. అందుకే వారికి సమాంతరంగా మరొకరిని ప్రోత్సహించటం అలవాటు. గతంలో రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి చోట్ల ముఠా కక్షలు ముదిరి పార్టీ చీలికదాకా పోయింది. కాంగ్రెస్‌లో ఎప్పటికీ తనకు భవిష్యత్తు ఉండబోదన్న నిర్వేదంతో ప్రస్తుత కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వంటి వారు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. నిజానికి కేరళ విషయంలో జరిగినంత జాప్యం గతంలో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మధ్యప్రదేశ్ వంటి చోట్ల లేదు. ఆ రాష్ట్రాల్లో కూడా సీఎం కుర్చీ కోసం నాయకులు నువ్వా నేనా అన్నట్టు పోటీపడ్డారు. ఎన్నికలకు ముందే కాంగ్రెస్‌లో ముఠా తగాదాలు బయటికొచ్చాయి. అయితే పార్టీలోని యువతరం ఎక్కువగా సతీశన్‌వైపే మొగ్గింది. కొందరు మహిళా కార్యకర్తలను లైంగికంగా వేధించిన నేతలపై చర్య తీసుకోవటంలో సతీశన్ వెనకాడకపోవటం, ఫలానా కులంవారూ, మతంవారూ దూరమవుతారని ఎందరుచెప్పినా వినకపోవడం యువతను ఆకర్షించింది. మంత్రిగా అనుభవం లేకున్నా నిజాయితీ, మంచి చదువరి కావటం, మేధోపరమైన అంశాలు చర్చించటంవంటివి సతీశన్‌కున్న అదనపు అర్హతలు. యూడీఎఫ్‌కు వందకుమించి స్థానాలు రాకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న సవాలు కూటమికి ఉత్సాహాన్నిచ్చింది. కాంగ్రెస్‌లో నాయకత్వం దక్కితే సరిపోదు. దాన్ని నిలబెట్టుకోవటానికి భిన్న వర్గాలను ప్రసన్నం చేసుకోవాలి. వారి ఆకాంక్షలు తీర్చాలి. ఆ విషయంలో సతీశన్ ఏ మేరకు విజయం సాధిస్తారన్నది ముమ్ముందు తెలుస్తుంది.

# కరుణరస స్ఫోరకం ఘజ్నవీ ఖండిక



మహాకవి జాషువా రాసిన ఫిరదౌసి కావ్యం తెలుగునాట సుప్రసిద్ధం. 'రాజు మరణించె ఒక తార రాలిపోయె/ కవియు మరణించె ఒక తార గగనమెక్కె/రాజు జీవించు రాతి విగ్రహములందు/సుకవి జీవించు ప్రజల నాలుకల యందు' అనే పద్యం ఇప్పటికీ కవులు వేదిక మీద నిత్యనూత నంగా ఆలపిస్తున్నారు. ఫిరదౌసి కవి విషాద జీవితాన్ని జాషువా కవి రాయడం కన్నా ముందు సురవరం ప్రతాపరెడ్డి 'సుల్తాన్ మహమూద్ ఘజ్నవీ' అనే ఖండిక రాశారు.

ఇది చారిత్రక, కవి జీవితానికి సంబంధించిన కథ. 174 పంక్తుల గీతమాలికలో రాసింది. ఈ మాలిక 1923లో తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం నుంచి వెలువడిన 'రెడ్డి రాణి' అనే పత్రికలో అచ్చయింది. (సంగిశెట్టి శ్రీనివాస్ సంకలనం చేసిన సురవరం కవిత్వం పుస్తకానికి సుంకిరెడ్డి నారాయణ రెడ్డి ముందుమాట). ఇందులోని అంశం భారతదేశంపై అనేకమార్లు దండయాత్రలు చేసిన మహమూద్ ఘజ్నవీ చరిత్ర తెలుపడం. మహమ్మదీయులు భారతదేశంపైకి చొరబడడం అతనితోనే మొదలు. హిందువులు ఎంత గొప్పవీరులై అతనినెదిరించారో ఇందులో వివరించారు.

సుమారు 95 పంక్తుల తేటగీతిమాలికలో గజనీ దాడులను, హిం దూదేశాన్ని కొల్లగొట్టడం గురించే వివరించారు. భరత ఖండపు పచ్చిమ భాగమందు/కలదు 'కాబూలు' దేశంబు ఖ్యాతి గాం చి/దానినేలె 'సుబక్తగీన్' ధర్మబుద్ధి/తండ్రి పిమ్మట' మహమూదు తక్తు నెక్కె/ఎక్కి పరరాష్ట్రముల జేర్చి యింపుగాంచె/నంత నతడు హిందూస్థానమంత గెలిచి/ధనముగూర్చి యిస్లాముదనర జేయ/దలచి పలుమాఱు తమి మీద దాడి వెడలె.. ఇట్లా అతడు కాబూలు వాడని తండ్రి తరువాత రాజై పొరుగువారిని జయించాడని, ఆ తర్వాత హిందూదేశాన్ని కొల్లగొట్టాలని దాడులు జరిపాడని మొదలవుతుంది. ఒక కథ చెప్పినట్లుగా చరిత్రను సవివరంగా చెప్పారు.

'తక్తు' అనేది మహమ్మదీయులు వాడుకునే మాట. గద్దెనెక్కె అని అర్థం. సింహాసనం అని మనవాళ్లు వాడుకునే మాటకు పర్యాయం వంటిది. సురవరం ఈ ఖండిక రాసేనాటికి నిజాం ప్రభుత్వమే నడుస్తున్నది. తక్తుపై నిజాం ఉన్నాడనేది సాధారణ వాడుక. అదే ఇందులో ప్రయోగించడం సాధారణ ప్రజలకు తెలియడం, ఇస్లాంల కథ కనుక వారి పదాన్నే ప్రయోగించడం ఒక ఔచిత్యం.

ఈ సుదీర్ఘ గీతమాలికలో దాదాపు 20 పంక్తుల్లో ఫిర్దోసి అనే కవి జీవితానికి సంబంధించినది. జాషువా రచించిన సుప్రసిద్ధ ఫిరదౌసి కావ్యం కన్నా తొమ్మిది సంవత్సరాలు ముందుగా దీనిని రాశారు.

సంపన్నుడైన రాజును కవులు ఆశ్రయించారు. అందులో 'ఫిర్దోసి' ఒకరు. ఆతనినే రాజు ఆదేశించాడు.. తన చరిత్రను కావ్యం గా రాయాలని. అందుకు పద్యానికొక అష్రఫీ ఇస్తానని వాగ్దానం చేశాడు.

ఘజ్నవీ ఫిర్దోసి కొక్క వాగ్దాన మిచ్చె
పద్యమున కొక్క యష్రఫీ వరుసనొసగ
అర్ధలక్ష పద్యంబుల నతడు వ్రాసి
పాదుషా మ్రోల నిలిచిన పలికె రాజు
'ఓయి! ఫిర్దోసి యష్రఫీలొసగ జాల
వాని మారుగ రూప్యముల్ పరగ నిత్తు'..

ఇందులో అష్రఫీ అంటే బంగారు నాణేలు, రూప్యములు అంటే వెండి నాణేలు అని అర్థం. మోసం చేసిన రాజును నిందించి కవి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. తరువాత ఒకనాడు మరో కవి ఫిర్దోసి రాసిన కావ్యంలోని పద్యాలను ఘజ్నవీ ముందు పాడి విన్పించాడు. అది విని అవి ఫిర్దోసీ పద్యాలని తెలుసుకొని ఆ కవికి చేసిన అన్యాయం దిద్దుకోవాలని భటులతో తానే కవి వద్దకు వెళ్లాడు. కానీ అప్పటికే ఆ కవి తనువు చాలించాడు. తాను తెచ్చిన ధనమంతా ఫిర్దోసి ఆత్మజులకు అందించాడు. కానీ చివరి కథలో గజనీ తనకు విజయాలను చేకూర్చిన అశ్వాలను, తాను సంపాదించిన ధనరాశులను, కోటబురుజులను చూసి వాటిని విడలేని దుఃఖాన్ని అనుభవించాడు. కన్నీరు కార్చి కార్చి మరునాడే యముని వద్దకు చేరుకున్నాడు.

కొద్దిభాగంలో కవి పరిస్థితిని ఆర్ద్రంగా రచించారు సురవరం. కానీ అనేక విజయాలను సాధించిన ఘజ్నవీ జీవితంలో తెచ్చిన పెనుమార్పులకు ఈ కవి కథ కారణమైంది. ఘజ్నవీ తన అశ్వాలను, ధనరాశులను, చూసి మురిసిపోయి, చరమదశలో వాటిని వదలలేని పరితాపానికి గురయ్యాడు. పరిపరివిధాల వేదనను అనుభవించాడు. అతని వేదన మాన్పించగల దక్షులెవరూ లేరు. కన్నీరు కార్చాడు. ఈ దృశ్యాన్ని కరుణరస స్ఫోరకంగా రాశారు సురవరం. ముగింపుగా ఒక సఅందించే చరణాలు రాశారు.

చావుబ్రతుకులు తిరుగును చక్రగతిని
'సోక్రటీ'సేగె శేషించె సాత్వికంబు
'సీజరేగి'నను ప్రతాపి శిఖలు వెలసె
'కృష్ణరాయలు' వెడలిరి కీర్తి మిగిలె
వీరి తనువులు మట్టిలో చేరిపోయె
మూఢబుద్ధిని గలిగె మహమూద నీకు
బియ్యమున నూలు గలిసిన
విధము చూవె
భూమిపై హెచ్చుతగ్గులు పొసగి యుండు
భువనముల నెల్ల సాధించి పూర్ణముగను
పావనాత్మను గోల్పోవ ఫలముగలదె'
యనెడి నీతికి లక్ష్యమై యవతరించి
తేమొ కాని నీ ఘనత యింకెందు గలదు?

ఎంత ప్రపంచాన్ని జయించినా పావనాత్మను, పవిత్రత లేని, నీతి ధర్మం పాటించని వారికి ఘనత ఏముంటుంది? అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు ఎంతటివాడైనా నీతి ధర్మం పాటించడమే లక్ష్యం కావాలనే మానవీయ సందేశం ఉంది. ఇది చారిత్రక ఖండ కావ్యం. ఇందులో ఫిర్దోసి (సురవరం ఇట్లే రాశారు, జాషువా ఫిరదౌసి అని వాడారు). కవికి, రాజుకు మధ్య జరిగిన కథ అయినా కవిని, రాజును వేదనకు గురిచేసిన ఘట్టం.

ఘజ్నవీ చరిత్ర విషాదాంతం. ఫిర్దోసి కథ విషాదాంతం. సోక్రటీసు, సీజరు, కృష్ణరాయలు పేర్లను సురవరం ప్రస్తావించడం ఆయనకు ప్రపంచ చరిత్ర పట్ల గల సమగ్రమైన అవగాహనకు సాక్ష్యం. పాశ్చాత్యుల నుంచి మన తెలుగు రాజుల వరకు అనే విస్తృతార్థం. కీర్తికారకమైన ఉత్తమ ధర్మాన్ని పాటించటమే పాలకుల లక్ష్యంగా అందించిన ప్రబోధం.

జాషువా ఫిరదౌసి కావ్యం కవిని కథానాయకుడుగా చేసింది. ప్రతాపరెడ్డి గజనీని కథానాయకుడిగా చేశారు. ఇందులో దేశం, మతం, పరస్పర దాడులు, విధ్వంసాలు ఒక భాగం చారిత్రకం కాగా, ఫిర్దోసి కవి సంఘటన చేర్చడం, అది రాజు పరిణామానికి కారణం కావడంగా మలచటం విశేషం.

ఈ కథ ముందు, వెనుకలుగా ఇద్దరు కవులు రాయడం వెనుక కవిజీవితం లోని విషాదమే ప్రధానం. రాజుల ఆస్థానాల్లో కవులు ఏ దేశంలోనైనా గౌరవం పొందుతారు. అవమానాలు ఎదుర్కొంటారు. అందులో ఇది అత్యంత ప్రసిద్ధమైన చారిత్రక ఘట్టం.

సురవరం రాసిన ఈ ఖండిక ఆంధ్ర ప్రాంతపు పత్రికలో అచ్చుకావడం వలన దానిని జాషువా చదివి ఉంటారా? అనేది తెలియదు. ముందు, వెనుకలుగా రాసినా ఎవరి కవితాపాకం వారిదే. ఎవరి రచనా పాటవం వారిదే. అయితే తెలుగునాట జాషువా ఫిరదౌసి ప్రచారం జరిగినంతగా సురవరం వారి ఫిర్దోసి ప్రచారంలోకి రాకపోవడం విచారించదగ్గ విషయం.

జాషువా ఫిరదౌసి కావ్యం కవిని కథానాయకుడుగా చేసింది. ప్రతాపరెడ్డి గజనీని కథానాయకుడిగా చేశారు. ఇందులో దేశం, మతం, పరస్పర దాడులు, విధ్వంసాలు ఒక భాగం చారిత్రకం కాగా, ఫిర్దోసి కవి సంఘటన చేర్చడం, అది రాజు పరిణామానికి కారణం కావడంగా మలచటం విశేషం.

# పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, సిఎన్జి ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ చౌరస్తా వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారాన్ని మోపిందని విమర్శించారు. ఒకవైపు ప్రజలు పొదుపు చర్యలు పాటించాలని సూచిస్తూనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలపై కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

కార్పొరేట్ సంస్థలు, పెద్ద పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం విధానాలు అమలు చేస్తూ దేశ ప్రజలను అప్పుల్లోకి నెట్టుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు, కార్మికులు, కూలీలు, ఉద్యోగులకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకొస్తూ యజమానులకు అనుకూల విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు



ఆకాశాన్నంటుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను విరమించి పెంచిన ఇంధన ధరలను తగ్గించకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఏపీ మల్లయ్య, పరశురాములు, ఎంప్లాయిస్ పత్రిక ఎడిటర్ వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు శివరాములు, చెన్నయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సివిల్ సప్లై గోదాం అమాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలయ్య, యాదయ్య, నరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కుపల్లికి ఘన సన్మానం



అగ్నిధార న్యూస్,( రామగుండం):

మాదిగ మహాశక్తి ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని ఎంబీ గార్డెన్‌లో నిర్వహించిన మహాసభలో మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులుని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా సహ-సమన్వయకర్త పెగడపల్లి భవాని నారాయణ శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మాదిగ సమాజ అభ్యున్నతికి మోత్కుపల్లి నరసింహులు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సామాజిక న్యాయం, హక్కుల సాధన కోసం ఆయన నిరంతరం పోరాడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్టీపీసీ పట్టణ గౌరవ అధ్యక్షుడు పుల్లూరి నాగభూషణం, పట్టణ అధ్యక్షుడు దొమ్మటి శేఖర్, ఈదునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మిత్ర ఫౌండేషన్ సహకారంతో బెంచీలు ఏర్పాటు..



**గ్రామ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామంలో మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పబ్లిక్ రెస్ట్ బెంచెస్ కార్యక్రమం లో భాగంగా గ్రామ బస్ స్టాప్ ఆవరణలో ప్రజల సౌకర్యార్థం రెండు సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి రోజూ బస్ కోసం వేచి ఉండే ప్రయాణికులు, వృద్ధులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు కూర్చొనేందుకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు కుకుడాల శ్రీకాంత్ నేత మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించే దిశగా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ కృష్ణారెడ్డిమాట్లాడుతూ,ప్రయాణికులు సేద తీరడానికి బెంచీలు ఏర్పాటు చేయడం పై వారికి గ్రామ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలు మిత్ర ఫౌండేషన్ నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి , మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్ , గ్రామ పెద్దలు, యువకులు, స్థానిక ప్రజలు మరియు మిత్ర సభ్యులు పాల్గొన్నారు.

## వీధి నాటకాలను ప్రోత్సహిద్దాం

**సహాయం అందజేసిన సర్పంచ్ కొండలు యాదవ్**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)



గ్రామీణ ప్రాంతాల్లో మరుగున పడుతున్న వీధినాటకలను ప్రోత్సహిద్దామని సర్పంచ్ కొండల్ యాదవ్ అన్నారు. వెల్దండ మండలం పోతేపల్లి గ్రామంలో కళా నాట్య బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి స్టేజి నాటకం కోసం తన వంతుగా విరాళం అందించేందుకు ఆయన ముందుకు వచ్చారు. సంస్కృతి, సంప్రదాయాలు, కళాపోషణ అంతరించిపోకుండా ఉండేందుకు తన వంతుగా 15 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో కనుమరుగవుతున్న వీధి నాటకాలను కాపాడుకోవాలని తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సర్పంచ్ కొండల్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కళా నాట్యమండలి బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

షాద్ నగర్ నియోజకవర్గ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు సహకరించాలని ఎమ్మెల్యే నీ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో , తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబలి కేంద్రం ప్రారంభించిన సహకార సంఘం కార్యదర్శి విజేందర్ రెడ్డి




అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గర వెల్జాల్ సహకార సంఘం సహా కార్యదర్శి విజేందర్ రెడ్డి రాగి అంబలి పంపిణి, చెయ్యడం జరిగింది. వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు. గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అంబాజీ,మాజీ వార్డు సభ్యుడు శివ విజయ్ కుమార్, భాస్కర్,సుదర్శన్, విజయ్ యాదవ్, బాలస్వామి, రవి,రాములు,తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు గా మారిన మట్టి రోడ్డు చదును చేయించిన సర్పంచ్ అనిత మల్లేష్



అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామ పంచాయతీ పరిధిలో స్మశాన వాటిక వైపు వెళ్లే మట్టి రోడ్డు గుంతలమయం కావడంతో నిత్యం పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బందికి గురవుతున్నారని తెలుసుకున్న సర్పంచ్ అనిత మల్లేష్ వెంటనే స్పందించి మొరం పోయించి రోడ్డును చదును చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు సర్పంచ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ అంబటి వెంకటేష్ గారు పంచాయతీ కార్యదర్శి ఆశిష్ రెడ్డి గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

## ఎస్ఐ నీ మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్




అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

వెల్దండ మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన యుగంధర్ రెడ్డి నీ అజిలాపూర్ గ్రామ సర్పంచ్, సిద్ధ గొని రమేష్ గౌడ్ , బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఎస్ఐ యుగంధర్ రెడ్డి నీ శాలువాతో ఘనంగా సన్మానించారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారం ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## పార్టీ నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు

**పోల్కొని గుట్ట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాత్లావత్ గోపాల్ నాయక్**

**షాద్ నగర్, మే 18(స్వచ్ఛ తెలంగాణ ):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోమవారం రాష్ట్రంలోని వివిధ మండలాలకు మండల అధ్యక్షులను నియమించడం హర్షించదగ్గ విషయమని పోల్కొని గుట్ట తండా సీనియర్ నేత రాత్లావత్ గోపాల్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... అందులో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గం లోని అన్ని మండలాలకు, కొత్తూరు,

# ఆశావర్కర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

**సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు**

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)

గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆయన సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర కమిటీ ఎమ్మెల్యేలకు ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని పిలుపునిచ్చింది అందులో భాగంగానే కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆశా వర్కర్లు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద ధర్నా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా శివరాములు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లతో వ్యక్తి చాకిరి చేయించు కుంటున్నాయని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు ఆశా వర్కర్లకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని ప్రమాద దీపం పిఎఫ్ ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని అన్నారు పని భారాన్ని తగ్గించాలని రాజకీయ వేధింపులు



ఆపాలని అన్నారు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆనంద్ కుమార్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి యాదమ్మ జిల్లా నాయకురాలు వసంత వంగూరు మండల అధ్యక్షురాలు సుమతమ్మ తోటపల్లి పిహెచ్సి అధ్యక్షురాలు సుభద్ర నాగమణి హుస్సే నమ్మ కల్వకుర్తి పిహెచ్సి నాయకురాలు విమల వెల్దండ మండల నాయకురాలు హరి భాయ్ బాలమని లక్ష్మ మ్మ నీల చారగొండ మండల నాయకురాలు స్వర్ణలత రెవెన్యూ డివిజన్ పరిధిలో ని ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# ఐఎంవీఎఫ్ మహాసభలకు ఏఐటీయూసీ నేతల పయనం

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):**

ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎంవీఎఫ్-ఏఐటీయూసీ) మహాసభలు ఒడిశా రాష్ట్రంలోని పూరిలో మే 20, 21 తేదీల్లో నిర్వహించనున్న నేపథ్యంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆర్జీ-1 బ్రాంచి నాయకులు సోమవారం పూరికి బయలుదేరారు. రామగుండం రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరిన వారిలో ఆర్జీ-1 బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ రంగు శ్రీను, సహాయ కార్యదర్శి కామ్రేడ్ మాదన మహేష్, బ్రాంచి కోశాధికారి కామ్రేడ్ ఎస్. వెంకట్ రెడ్డి, నాయకులు రెడ్డి వెంకట స్వామి, ఎ.వి.ఎస్. ప్రకాశ్ ఉన్నారు. ఈ సందర్భంగా బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమల నుంచి ఏఐటీయూసీ ప్రతినిధులు మహాసభలకు హాజరవుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు, కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణను రూపొందించే అవకాశం ఉందన్నారు.




అదేవిధంగా కొత్త బొగ్గు గనులను వేలం పాటల ద్వారా ప్రైవేటుకు అప్పగించకుండా ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించే అంశంపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముందని పేర్కొన్నారు. మహాసభలకు వెళుతున్న నాయకులకు ఆర్జీ-1 బ్రాంచి కమిటీ తరపున ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎనిమిది మంది పిల్లలు ఉన్నా... తల్లికి దిక్కులేరు!

## ఆకలితో వీధుల్లో తిరుగుతున్న వృద్ధురాలు
## మానవత్వం చాటిన సామాజిక కార్యకర్త ఆకుదారి రాజేశ్వరి

**అగ్నిధార న్యూస్ ,(మంచిర్యాల):**

కన్న తల్లిని కంటికి రెప్పలా చూసుకోవాల్సిన పిల్లలే ఆమెను వదిలేసిన హృదయ విదారక ఘటన మంచిర్యాలలో చోటుచేసుకుంది. ఎనిమిది మంది కొడుకులు, బిడ్డలు ఉన్నప్పటికీ ఓ వృద్ధురాలు ఆకలితో వీధుల్లో తిరుగుతూ దయనీయ పరిస్థితుల్లో జీవనం సాగిస్తోంది. స్థానికంగా రోడ్డుపై ఆకలితో అలమటిస్తున్న వృద్ధురాలిని గమనించిన సామాజిక కార్యకర్త ఆకుదారి రాజేశ్వరి వెంటనే స్పందించారు. ఆమెకు అన్నం పెట్టి, తాగునీరు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వృద్ధురాలి పరిస్థితిని చూసిన స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల వివరాల ప్రకారం, ఆ వృద్ధురాలికి ఎనిమిది మంది సంతానం ఉన్నప్పటికీ ఎవరూ ఆమెను చూసుకోవడం లేదని తెలుస్తోంది. కుటుంబ సభ్యుల నిర్లక్ష్యంతో ఆమె రోడ్లపై తిరుగుతూ జీవనం సాగిస్తున్నట్లు సమాచారం.

**కరిగిపోతున్న కుటుంబ బంధాలు**

ఒకప్పుడు ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు ఆదర్శంగా నిలిచిన సమాజంలో ఇప్పుడు వృద్ధుల పరిస్థితి ప్రశ్నార్థకంగా



మారుతోంది. తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యతను మరిచిపోయి వారిని ఒంటరిగా వదిలేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ?వృద్ధుల సంక్షేమంపై చర్యలు అవసరం

నిరాశ్రయ వృద్ధులను గుర్తించి వారికి ఆహారం, వైద్యం, ఆశ్రయం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. వృద్ధాశ్రమాలు, సంక్షేమ పథకాల అమలును మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

# వన్ ఇంక్లైన్ అండర్ బ్రిడ్జి రోడ్డు దుస్థితి

## చెత్త కుప్పలు, బురద నీటితో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
## తక్షణ చర్యలు తీసుకోవాలని సీపీఐ నేత రమేశ్ కుమార్ డిమాండ్

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని జీడీకే వన్ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు అధ్వాన్నంగా మారిందని, రోడ్డు పై పారుతున్న నీటిని అరికట్టి చెత్త కుప్పలను తొలగించాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తొడుపునూరి రమేశ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రోడ్డు పక్కనే చెత్త కుప్పలు పేరుకుపోవడంతో తీవ్ర దుర్వాసన వ్యాపించి వాహనదారులు, ప్రజలు, కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా యైటింక్లైన్ కాలనీకి వెళ్లే తాగునీటి పైప్‌లైన్ లీకేజీ కారణంగా గ్యాలన్ల కొద్దీ నీరు వృథాగా పోతూ రోడ్డు మొత్తం బురదమయంగా మారిందన్నారు. నిత్యం ఈ మార్గం గుండా విధులకు వెళ్లే కార్మికులు, ఉద్యోగులతో పాటు జనగామ, సుందిళ్ల, ముస్త్యాల ప్రాంతాలకు చెందిన ప్రజలు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లలో ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రోడ్డు పై నిల్వ ఉన్న బురద నీరు వాహనాలపై చిమ్మడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని అన్నారు.



రోడ్డు పక్కన చెత్త వేయకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పైప్‌లైన్ లీకేజీని అరికట్టి రోడ్డు పై నీరు నిల్వ ఉండకుండా చూడాలని సింగరేణి యాజమాన్యం, ఆర్జీ-1 అధికారులు వెంటనే స్పందించాలని రమేశ్ కుమార్ డిమాండ్ చేశారు.

# నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిశీపు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలశీ లోని వ్యవసాయ పొలాల వద్ద రాత్రి సమయంలో బోరు మోటార్లు, స్టార్టర్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను తలకొండపల్లి పోలీసులు సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పడకల్ గ్రామానికి చెందిన ఉదరీ మల్లేష్, గోల్సాం శ్రీనివాసులు జల్సాలకు, మద్యానికి అలవాటు పడి డబ్బులు సులభంగా సంపాదించాలని నిర్ణయించుకున్నారు. వీరిద్దరూ కలసి పడకల్ గ్రామం శివారులో గత కొన్ని రోజుల క్రితం బోరు మోటర్ మరియు స్టార్టర్ ని దొంగతనం చేసినట్లు పోలీసులు గుర్తించారు. రెండు కేసుల్లో వీరిద్దరు ఉండగా మరొక కేసులో వీరిద్దరు అదే గ్రామానికి చెందిన మొకిరాళ్ల మల్లయ్య ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి ఒక ట్రాక్టర్, టీవీఎస్



మోటర్ సైకిల్, రెండు బోరు మోటర్లు, ఒక స్టార్టర్ ని రికవరీ చేశారు. వెంటనే కేసును పరిష్కరించిన ఎస్సై శేఖర్ మరియు కానిస్టేబుల్ నాగని శ్రీనివాస్, నిరంజన్, రమేష్, జాషువాను ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి అబినందించారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్**

వేసవికాలం సందర్భంగా క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని రేగడి మద్దికుంట గ్రామంలో ఆదివారం రోజున తాటికంటినగేష్ స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ను ఆయన స్నేహితులు ప్రారంభించారు. మొదటి బహుమతిగా 18000, రెండవ బహుమతిగా 8000 ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ 10 రోజులు కొనసాగుతాయని సుమారుగా 30 జట్ల క్రికెట్ పోటీదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేవైఎం మండల ప్రెసిడెంట్ ఒజ్జసతీష్ యాదవ్, అల్లిపూర్ సర్పంచ్ సాయికిరణ్, రేగడిమద్దికుంట గ్రామ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు మెంబర్లు వసీం, అలీ, రవి,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్లో డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని18**

సోమవారం రోజున 41వ డివిజన్ ఎల్బీనగర్ లోరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని డ్వాక్రా గ్రూపులలోని మహిళలకు ఇందిరమ్మ చీరలు అందిస్తున్న క్రమంలో 41వ డివిజన్ ఎల్బీనగర్లోని స్వయంసహాయకసంఘాల్లోని గ్రూపు మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్యమాట్లాడుతూ... రాష్ట్రంలో గత పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ఆడబిడ్డలందరికీ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం అది కూడా నాణ్యతతో కూడిన చీరలను ఇవ్వడం హర్షించదగ్గ విషయమని సూర్య అన్నారు ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలనను కొనసాగిస్తున్న క్రమంలో డ్వాక్రా మహిళా సంఘాల్లోని మహిళలు రాష్ట్ర ప్రభుత్వ పనితీరులో భాగస్వాములై రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారికి చేరే విధంగా పనిచేయాలని సూర్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ నాయకులు రాణవేణి సుధీర్ ,పోతరాజు నాగరాజు మెప్మా ఆర్పీలు స్వర్ణలత, భాగ్య, సరోజన, పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగింది

## మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని18**

సోమవారం 41వ డివిజన్ ఎల్బీనగర్ లోరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని డ్వాక్రా గ్రూపులలోని మహిళలకు ఇందిరమ్మ చీరలు అందిస్తున్న క్రమంలో 41వ డివిజన్ ఎల్బీనగర్లోని స్వయంసహాయకసంఘాల్లోని గ్రూపు మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్యమాట్లాడుతూ... రాష్ట్రంలో గత పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ఆడబిడ్డలందరికీ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం అది కూడా నాణ్యతతో కూడిన చీరలను ఇవ్వడం హర్షించదగ్గ విషయమని సూర్య అన్నారు ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలనను కొనసాగిస్తున్న క్రమంలో డ్వాక్రా మహిళా సంఘాల్లోని మహిళలు రాష్ట్ర ప్రభుత్వ పనితీరులో భాగస్వాములై రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారికి చేరే విధంగా పనిచేయాలని సూర్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ నాయకులు రాణవేణి సుధీర్ ,పోతరాజు నాగరాజు మెప్మా ఆర్పీలు స్వర్ణలత, భాగ్య, సరోజన, పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగింది

## పార్టీ బలోపేతానికి సమన్వయంతో పనిచేయాలి



**పాలకుర్తి, అంతర్గం మండలాల నాయకులకు ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ పిలుపు**

**అగ్ని ధార న్యూస్,(రామగుండం,):**

రామగుండం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ సూచించారు. ఆదివారం రామగుండం నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాలకుర్తి, అంతర్గం మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనగణన కార్యక్రమం, పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి కార్యకలాపాలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాబోయే కార్యక్రమాల్లో అందరూ ఐక్యంగా పాల్గొని పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బంగారం కొనొద్దంటారా..

**ప్రజల బతుకులు బాగుచేయండి ముందు!**
**ప్రధాని మోదీ వ్యాఖ్యలపై**
**డా. మార్షల్ దుర్గం నగేష్ ఆగ్రహం**
**ఆర్థిక వైఫల్యాలను ప్రజలపై**
**మోపడం సిగ్గుచేటు ఎస్ఎస్‌డీ నేత**




**అగ్ని ధార న్యూస్,( హైదరాబాద్ ):**

"ఏడాదిపాటు ఎవరూ బంగారం కొనొద్దు" అంటూ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై సమత సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా మార్షల్ దుర్గం నగేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి, విదేశీ మారక ద్రవ్య నిల్వలను ఖాళీ చేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు తన వైఫల్యాలను ప్రజలపై మోపేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఆదివారం హైదరాబాద్‌లో విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. "దేశ ఆర్థిక పరిస్థితి దారుణంగా మారడానికి కారణం ప్రజలు బంగారం కొనడం కాదు.. కేంద్ర ప్రభుత్వ తప్పుదోవ పట్టించే ఆర్థిక విధానాలు" అని విమర్శించారు. పేద, మధ్యతరగతి ప్రజల సంప్రదాయమైన బంగారం కొనుగోలుపై ఆంక్షలు సూచించే ముందు నిరుద్యోగం, ధరల పెరుగుదల, రూపాయి పతనం, కార్పొరేట్ దోపిడీపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

"దేశ సంపదను కొద్ది మంది కార్పొరేట్ మిత్రులకు అప్పగించి.. ఇప్పుడు సామాన్య ప్రజలకు ఖర్చులు తగ్గించుకోమంటారా? విదేశాలకు వెళ్లొద్దంటారా? బంగారం కొనొద్దంటారా? ఇది ప్రజల జీవితాలపై ఆర్థిక అత్యవసర పరిస్థితిని రుద్దడమే" అని ధ్వజమెత్తారు.

భారతీయ మహిళల జీవితాల్లో బంగారం ఒక భావోద్వేగ సంపదగా, భద్రతగా ఉంటుందని, అలాంటి అంశాన్ని కూడా ఆర్థిక సంక్షోభంతో ముడిపెట్టి ప్రజలను భయపెట్టడం బాధ్యతారాహిత్యమని అన్నారు. "దేశంలో కోట్లాది మంది యువతకు ఉద్యోగాలు కల్పించకుండా, రైతులను అప్పుల బారిన పడేసి, చిన్న వ్యాపారాలను నాశనం చేసిన ప్రభుత్వం ఇప్పుడు ప్రజల పొదుపులపైనా కన్నేసింది" అని విమర్శించారు.

దేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలు తగ్గిపోవడానికి యుద్ధాలు, దిగుమతుల భారం కారణమైతే.. దానికి ప్రత్యామ్నాయ ఆర్థిక వ్యూహాలు రూపొందించాల్సింది కేంద్ర ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ప్రజల వ్యక్తిగత కొనుగోళ్లపై పరిమితులు సూచించడం పాలనా వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. "దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడాల్సింది పాలకులు.. ప్రజల బంగారం కాదు. ముందు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచండి. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వండి. రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి. ఆ తర్వాత దేశభక్తి పేరుతో త్యాగాలు అడగండి" అని డా. మార్షల్ దుర్గం నగేష్ స్పష్టం చేశారు.

# ఇంధన పొదుపుపై కందుల సంధ్యారాణి ప్రత్యేక దీక్ష

**బస్సులో ప్రయాణించి కలెక్టర్‌కు వినతిపత్రం**
**మోదీ సూచనలు ప్రతి కుటుంబం ఆచరించాలని పిలుపు**




**అగ్ని ధార న్యూస్,(రామగుండం):**

దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన ఇంధన పొదుపు, మితవ్యయ సూచనలను ప్రజలు ఆచరణలో పెట్టాలని రామగుండం బీజేపీ నేత, తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు.

సోమవారం గోదావరిఖని నుంచి పెద్దపల్లి వరకు టీఎస్ఆర్టీసీ బస్సులో ప్రయాణించి జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు ఇంధన వినియోగాన్ని తగ్గించి పొదుపు జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. మోదీ సూచనలు కేవలం మాటలు కాకుండా ప్రతి ఒక్కరి జీవనశైలిలో మార్పు తీసుకురావాలని అన్నారు. ప్రతి కుటుంబం ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు కృషి చేయాలని, ప్రజా రవాణా వ్యవస్థను ఎక్కువగా వినియోగించాలని పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకమవుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే దేశ ప్రధాని సూచనలను పాటించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందేశం ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి దేశ అభివృద్ధికి దోహదపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సులువ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు మెరుగు నరేష్ గౌడ్, ఊరగొండ అపర్ణ, బోడకుంట సుభాష్, పాకాల నరసింహారెడ్డి, కోడూరి రమేష్, ఏరుకొండ తిరుపతి, కొమిరే లక్ష్మణ్, గన్న శ్రీనివాస్, కొట్టే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల విస్తృత తనిఖీలు




**అగ్నిధార న్యూస్18 సోమవారం**

పెద్దపల్లి జోన్ పరిధిలోని పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంతంలో బస్టాండ్ ఏరియా,కార్గో పార్సిల్ ఏరియా, దుకాణాలు, పాన్ షాపులతో పాటు పలు బస్సుల్లో పెద్దపల్లి ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ నార్కోటిక్ వింగ్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్ సమన్వయంతో సోమవారం నార్కోటిక్ స్నిఫర్ డాగ్ సహాయంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. అనంతరం పెద్దపల్లి ఐటీఐ కళాశాల పరిసరాలు,కళాశాల వెనుక ఉన్న ఖాళీ ప్రదేశాల్లో స్నిఫర్ డాగ్‌తో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... గంజాయి సరఫరా, వినియోగాన్ని నియంత్రించడమే లక్ష్యంగా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడంతో పాటు నార్కోటిక్ స్నిఫర్ డాగ్‌లతో ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాలు,అలాగే చిన్నపిల్లలకు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్లు,గుట్కా, సిగరెట్లు వంటి నిషేధిత వస్తువులు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. బస్టాండ్‌లో ఉన్న ప్రయాణికుల బ్యాగులను, అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేసి వారి వివరాలను సేకరించడం జరిగింది. గంజాయి మత్తుపదార్థాలను బస్సులు,

**రైల్వే మార్గాలు,ప్రైవేట్ వాహనాలు,కార్ల ద్వారా తరలిస్తున్నారని తెలిపారు.**

బస్సులు, రైళ్లలో ప్రయాణించే సమయంలో ఎవరైనా అనుమానాస్పదంగా బ్యాగులతో తిరుగుతున్న వ్యక్తులు కనిపించినా లేదా మత్తు పదార్థాల సరఫరాకు సంబంధించిన సమాచారం తెలిసినా స్థానిక పోలీసులకు లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ నంబర్ 1908 లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలనికోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తమ భవిష్యత్తునుకాపాడుకోవాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నార్కోటిక్ టీమ్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, పెద్దపల్లి టౌన్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది,నార్కోటిక్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ కొరతపై కట్టెల పొయ్యితో ఎంపీ నిరసన



**ప్రచారాల్లో మాత్రమే అభివృద్ధి కనిపిస్తోందని విమర్శ**
**ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**అగ్ని ధార న్యూస్ ,(పెద్దపల్లి**

గ్యాస్ కొరతతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నిరసిస్తూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కట్టెల పొయ్యిపై స్వయంగా వంట చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, దేశం అంతర్జాతీయ వేదికలపై అభివృద్ధి సాధించిందని చెప్పుకుంటున్నప్పటికీ గ్రామాల్లో ప్రజలు గ్యాస్ సిలిండర్లు లేక మళ్లీ కట్టెల పొయ్యిలకే పరిమితమవుతున్న పరిస్థితి నెలకొందని విమర్శించారు. ఇది కేంద్ర ప్రభుత్వ విధానాల వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్యాస్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు మళ్లీ పొగలో వంట చేయాల్సి రావడం బాధాకరమన్నారు. ప్రచారాలకే పరిమితం కాకుండా ప్రజల ప్రాథమిక అవసరాలపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని సూచించారు. గ్యాస్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారి తరఫున పోరాటం కొనసాగిస్తామని ఎంపీ స్పష్టం చేశారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు వేగవంతం చేయాలి



**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.**
**ఫార్మర్ రిజిస్ట్రీలో రాష్ట్రంలో అగ్రస్థానంలో పెద్దపల్లి.**
**95 శాతం నమోదును పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి.**
**తక్కువ నమోదు ఉన్న క్లస్టర్లపై ప్రత్యేక దృష్టి సారించాలి.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, మే-18:**

జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును వేగవంతంగా పూర్తి చేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రీపై సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ...**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమంలో పీపీబీ హోల్డర్లు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా 80 శాతం ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును 95 శాతానికి చేర్చేలా లక్ష్యాన్ని నిర్దేశించుకొని అధికారులు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా నమోదు శాతం తక్కువగా ఉన్న క్లస్టర్లపై ప్రత్యేక దృష్టి సారించి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎం మార్క్ ఫెడ్ గౌరీ నాగేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్‌పే కంపెనీలో ఉద్యోగాలు

**భర్తీకి ఈ నెల 22న జాబ్ మేళా**
**జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి , మే -18**



జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఫోన్‌పే కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 22 శుక్రవారం జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోన్‌పే కంపెనీలో మొత్తం 50 బిజినెస్ డెవలప్‌మెంట్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ లేదా ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగిన వారు అర్హులని, వయస్సు 18 నుంచి 38 సంవత్సరాల మధ్య ఉండాలని అన్నారు. కేవలం పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.18 వేల నుండి రూ.22 వేల వరకు వేతనం అందజేయనున్నట్లు, ఎంపికైన అభ్యర్థులు పెద్దపల్లి, రామగుండం, జమ్మికుంట, మంథని, కాళేశ్వరం, కాటారం, హుజూరాబాద్, హుస్నాబాద్ ప్రాంతాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు మే 22న ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలు, అప్‌డేటెడ్ బయోడేటా/రెజ్యూమే, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో పాటు అనుభవం ఉంటే ఎక్స్‌పీరియన్స్ లెటర్ తీసుకొని రూమ్ నెంబర్ 233, మొదటి అంతస్తు, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం పెద్దపల్లిలో హాజరై తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


మంగళవారం 19 మే 2026
అగ్నిధార

# 'సావిత్రి' ఆటనే మార్చేస్తుందట.. ది రెడ్ బ్యాగ్ టీంలో జాయిన్ అయిన రాశీ


రవికుమార్ సీరపు దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతున్న చిత్రం 'ది రెడ్ బ్యాగ్'(ఎష్ట్రవ =వస ధీుష్ర). హర్యానా యాక్టర్ కబీర్ దుహన్ సింగ్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఈ మూవీలో పాపులర్ నటి రాశీ కీలక పాత్రలో నటిస్తుంది. ఈ విషయాన్ని షేర్ చేస్తూ మేకర్స్ షేర్ చేసిన కొత్త అప్‌డేట్ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. రాశీ టీంలో జాయిన్ అయినట్టు తెలియజేస్తూ.. కొన్ని పాత్రలు కేవలం కథకు సపోర్ట్‌గా నిలుస్తాయి. కానీ సావిత్రి మాత్రం మొత్తం ఆటనే మార్చేస్తుంది.. అంటూ నయా అప్‌డేట్ షేర్ చేశారు మేకర్స్. సావిత్రి పాత్ర సినిమాకు బ్యాక్ బోన్‌గా ఉండబోతున్నట్టు తాజా న్యూస్ హింట్ ఇచ్చేస్తుంది. రాధ్య, స్నేహా సింగ్, ఆకాంక్ష ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. ఈషాన్ శంకర్, అవినాష్ బాదల్, భార్గవి ఈ మూవీలో ప్రసాద్ బెహరా ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన ది రెడ్ బ్యాగ్ మూవీ ప్రీ లుక్‌లో నలుగురు అమ్మాయిలతో రిలీజ్ చేసిన పోస్టర్‌తో బ్యాగ్ చుట్టూ తిరిగే కథాంశంతో సాగే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చారు. మరో పోస్టర్‌లో చేతినిండా రక్తం, ఆ బ్యాగును పట్టుకున్న తీరు, అక్కడే ఉన్న కత్తులు, తుపాకులు, రక్తపుమయంగా మారిన ఏరియా ఇలా ప్రతీ ఒక్కటి ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. రవికుమార్ సీరపు ది రెడ్ బ్యాగ్‌కు దర్శకత్వం వహిస్తుండటమే కాకుండా కథ, కథనం సమకూరుస్తున్నాడు. నిర్మాత హరికృష్ణ సోమిశెట్టికి డెబ్యూ సినిమానే అయినా భారీ బడ్జెట్‌తో సినిమాను తెరకెక్కిస్తుండటం విశేషం. ఇంతకీ ది రెడ్ బ్యాగులో ఏముంది.. అనేది టీజర్‌తో ఏమైనా హింట్ ఇస్తారేమో చూడాలి.



# ఆ మూవీ రిలీజ్ ఎప్పుడు? ఇంతలోనే మరొకటి



తెలుగు బిగ్‌బాస్ షోలో పాల్గొన్న వాళ్లలో పలువురికి గుర్తింపు అయితే వచ్చింది గానీ ఆ సీజన్ తర్వాత వాళ్లని జనాలు పట్టించుకున్న దాఖలాలు అయితే లేవు. తొలి సీజన్ విన్నర్ శివబాలాజీ దగ్గర నుంచి లేటెస్ట్ సీజన్ విజేత కల్యాణ పడాల వరకు ఇదే తంతు. అలాంటిది గత సీజన్‌లో కొన్నిరోజులు మాత్రమే ఉన్న ఓ బ్యూటీకీ సుడిగాలి సుధీర్ కొత్త మూవీలో హీరోయిన్ ఛాన్స్ దక్కింది. 'జబర్దస్త్' కమెడియన్‌గా క్రేజ్ తెచ్చుకున్న తర్వాత సాఫ్ట్‌వేర్ సుధీర్, త్రీ మంకీస్ లాంటి మూవీస్ చేశాడు. వీటిని ఒక్కడు కూడా పట్టించుకోలేదు. కొన్నేళ్ల క్రితం చేసిన 'గాలోడు' మాత్రం ఊహించని హిట్ అయింది. ప్రస్తుతం 'గోట్' అనే మూవీ చేశాడు. ఈ మార్చిలోనే రిలీజ్ చేస్తామని అన్నారు గానీ దాని సంగతి ఏంటో తెలియట్లేదు. అదలా ఉండగానే 'సుధీర్ జోకర్' పేరుతో కొత్త చిత్రాన్ని ప్రకటించారు. ఇందులోనే సుధీర్ సరసన ఆయేషా జీనత్ హీరోయిన్‌గా చేయనుంది. ఈమె తమిళ నటి. గతంలో తమిళ బిగ్‌బాస్‌లో పాల్గొంది. గతేడాది తెలుగులో ప్రసారమైన బిగ్‌బాస్‌లోనూ పార్టిసిపేట్ చేసింది. కానీ ఆరోగ్య సమస్యలతో మధ్యలోనే వెళ్లిపోయింది. ఇప్పుడు సుధీర్ సరసన ఛాన్స్ కొట్టేసింది.




# పెద్ది ఏమైనా దేవుడి పేరా..? నా ఫేవరేట్ క్రికెటర్, రెజ్లర్, రన్నర్.. స్టన్నింగ్‌గా రాంచరణ్ పెద్ది ట్రైలర్

గ్లోబర్ స్టార్ యాక్టర్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పెద్ది (రావసంఅ). స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ డ్రామాగా వస్తోన్న ఈ చిత్రానికి ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ జూన్ 4న 2026 థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్‌లో బిజీబిజీగా ఉన్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. ఇక్కడ ఏ కుర్రోడిని అడిగినా ఫేవరేట్ ప్లే ఆట మారుతుంది కానీ ఫేవరేట్ ప్లేయర్ (ఆటగాడు) మారడం లేదు.. అంటూ బొమన్ ఇరానీ చెబుతున్న డైలాగ్స్‌తో షురూ అయింది ట్రైలర్. పెద్ది ఈ ఏరియాలో ఏమైనా దేవుడి పేరా.. అంటే నా ఫేవరేట్ క్రికెటర్ పెద్ది సార్.. నా ఫేవరేట్ రెజ్లర్ పెద్ది సార్.. నా ఫేవరేట్ రన్నర్ పెద్ది సార్.. ఈ కుర్రాళ్లకు ఫేవరేట్ గుడిలో దేవుడు కాదు.. గ్రౌండ్‌లో దేవుడు. ఆటే నా పొగరు.. అంటూ రాంచరణ్ చెబుతున్న డైలాగ్స్ అభిమానుల్లో ఫుల్ జోష్ నింపుతున్నాయి. ఆ తర్వాత హీరోయిన్ జాన్వీకపూర్ ఎంట్రీ ఇవ్వడం.. ఆకాశంలో నుంచి చుక్కలు రాలిపడతాయంటారు కా కదా.. ఓ చుక్కమైనా విజయనగరంలో ఈ పూట రాలిపడినాదేంటి రా.. అంటూ స్నేహితుడిని అడుగుతూ కొత్త యాసలో సాగుతున్న రాంచరణ్ డైలాగ్స్ థియేటర్లలో అభిమానులు, మూవీ లవర్స్‌కు సరికొత్త అనుభూతిని అందించబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తున్నాయి. క్రికెట్, రెజ్లింగ్, రన్నింగ్.. ఇలా మల్టీ స్పోర్ట్స్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు ట్రైలర్‌తో హింట్ ఇచ్చాడు డైరెక్టర్. నాకు ఆట గెలవడం కాదు.. బతకడం కావాలి.. అంటూ కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ పవర్ ఫుల్ డైలాగ్స్‌తో అదరగొట్టేస్తున్నాడు. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పెద్ది చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.

# అవన్నీ రూమర్లే!

అచ్చ తెలుగందం శ్రీలీలకు యువతరంలో ఉన్న క్రేజ్ గురించి తెలిసిందే. అందుకే ఈ అమ్మడు విజయాలతో సంబంధం లేకుండా భారీ అవకాశాలను అందిపుచ్చుకుంటున్నది. అదే సమయంలో గత కొంతకాలంగా ఈ భామ వ్యక్తిగత జీవితం గురించి రూమర్లు రావడం పరిపాటిగా మారింది. తాజాగా క్రికెటర్ తిలక్‌వర్మతో ఈ ఆమె డేటింగ్‌లో ఉందంటూ సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతున్నది. గత డిసెంబర్‌లో వీరిద్దరూ తిరుమలను సందర్శించడం, ఆపై ముంబయిలో టీ20 మ్యాచ్‌ను తిలకించడంతో డేటింగ్ వార్తలకు మరింత బలం చేకూరినట్లయింది. తాజాగా వీటిపై శ్రీలీల తల్లి స్వర్ణలత స్పందించారు. ఇవన్నీ కేవలం పుకార్లేనని, వాటిలో ఎలాంటి వాస్తవం లేదని, ప్రస్తుతం శ్రీలీల కెరీర్ మీదనే దృష్టి పెట్టిందని వివరణ ఇచ్చారు. మరో ఐదేళ్ల తర్వాతే తన కూతురు పెళ్లి గురించి ఆలోచిస్తానని స్పష్టం చేశారు. గతంలో బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్‌తో శ్రీలీల డేటింగ్‌లో ఉందనే ప్రచారం కూడా జరిగింది. ఈ వార్తలను కూడా స్వర్ణలత ఖండించారు. తాను, కార్తిక్ ఆర్యన్ తల్లి ఇద్దరం గైనకాలజిస్టులం కావడంతో వృత్తిపరంగా కలుసుకొని అనేక విషయాలు మాట్లాడుకుంటామని, దీనిని కారణంగా చూపించి కార్తిక్ ఆర్యన్, శ్రీలీల మధ్య రిలేషన్‌షిప్ వార్తలను సృష్టించారని ఆమె అసహనం వ్యక్తం చేశారు.



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com